స్కాన్ చేయండి


www.vaarthavedhikasurya.com

PRGI NO:- TGTEL/25/A0305

# వార్త వేదిక సూర్య

తెలుగు దినపత్రిక

VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

| యాదాద్రి భువనగిరి | సంపుటి: 2 | సంచిక: 51 | శుక్రవారం, 10 జులై, 2026 | ఎడిటర్: పోలోజు శ్రీనివాసచారి | పేజీలు: 8 | వెల: 5-00 |
|---|---|---|---|---|---|---|
| YADADRI BHUVANAGIRI | VOLUME : 2 | ISSUE : 51 | FRIDAY, JULY 10, 2026 | EDITOR : POLOJU SRINIVASA CHARY | PAGES : 8 | RS : 5-00 |


## బండి భగీరథ్‌కు బెయిల్

- దర్యాప్తునకు సహకరించాలని హైకోర్టు ఆదేశం



2

# రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలపడమే లక్ష్యం

### 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్స్ ఆర్థిక వ్యవస్థ

- దేశ ఆర్థిక వ్యవస్థలో 10శాతం వాటా సాధించేలా ప్రణాళికలు
- తెలంగాణను అగ్రగామి రాష్ట్రంగా తీర్చిదిద్దడమే లక్ష్యం
- ఓఆర్ఆర్ లోపలున్న పరిశ్రమలను ఓఆరఆర్ వెలుపలకు తరలింపు
- హైదరాబాద్‌ను కాలుష్యం నుంచి తప్పించే చర్యలు
- ఇండియాస్ నెక్స్ట్‘ జెన్ సోలార్ మాడ్యూల్ యనిట్ ప్రారంభంలో సిఎం రేవంత్



హైదరాబాద్, జూలై 9 (వార్త వేదిక సూర్య):

2047 నాటికి తెలంగాణ 3 ట్రిలియన్ డాలర్స్ ఆర్థిక వ్యవస్థగా ఎదుగు తుందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. తెలంగాణను దేశంలోనే అగ్రగామి రాష్ట్రంగా తీర్చిదిద్దడమే తమ ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. షాబాద్ మండలం సీతారాంపురంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఇండియాస్ నెక్స్ట్‘ జెన్ సోలార్ మాడ్యూల్ యనిట్‌ను ముఖ్యమంత్రి మిగతా 2లో..




## ఒలింపిక్స్ లక్ష్యంగా తెలంగాణ పరుగులు

- గచ్చిబౌలి నుంచి తెలంగాణ క్రీడా విప్లవానికి శ్రీకారం
- స్పోర్ట్స్ డిస్ట్రిక్ట్, స్పోర్ట్స్ యూనివర్సిటీ ప్రారంభం..
- క్రీడా విధానంలో కొత్త అధ్యాయానికి నాంది
- ఒలింపిక్స్‌కు తెలంగాణను సిద్ధం చేయడమే లక్ష్యం: సీఎం రేవంత్

హైదరాబాద్, జూలై 9 (వార్తా వేదిక సూర్య):

హైదరాబాద్ గచ్చిబౌలి స్టేడియం వేదికగా తెలంగాణ క్రీడా రంగంలో కొత్త శకానికి శ్రీకారం చుడుతూ ముఖ్యమ్మంత్రి రేవంత్ రెడ్డి గచ్చిబౌలి స్పోర్ట్స్ డిస్ట్రిక్ట్ – ఎ న్యూ ఎరా ఫర్ తెలంగాణ స్పోర్ట్స్ ఎక్సలెన్స్‌తో పాటు యంగ్ ఇండియా ఫిజికల్ మిగతా 2లో..

# ఆ రూ.1,400 కోట్లు ఆంధ్రా కాంట్రాక్టర్లు ఇచ్చినవి కావా?

- క్విడ్‌ప్రో కో ద్వారా వచ్చినవి కావా?
- ఆ సొమ్ములు అమరుల కుటుంబాలకు పంచిపెట్టండి
- కాళేశ్వరం అవినీతిలో అనకొండ హరీశ్‌నే ఇంకా ముందు పెడుతోంది
- ఆ పార్టీ జన్మలో అధికారంలోకి రాదు..
- పెద్దమనిషికి అంటించిన అవినీతి మరక సరిపోతలేదా?
- నాపై ఎన్నికల కమిషన్‌కు వెయ్యి ఫిర్యాదులు చేశారు
- కేటీఆర్, హరీశ్‌లపై ధ్వజమెత్తిన కవిత
- సింగరేణిలో మెడికల్ బోర్డు ఏర్పాటు చేయాలి
- 20 నుంచి గోదావరిఖనిలో నిరాహార దీక్షకు కవిత నిర్ణయం



భద్రాద్రి కొత్తగూడెం, జూలై 9 (వార్త వేదిక సూర్య):


“బీఆర్ఎస్ ఖాతాలో ఉన్న రూ.1,400 కోట్లు క్విడ్ ప్రో కో ద్వారా వచ్చినవి కావా? అవి ఆంధ్రా కాంట్రాక్టర్లు ఇచ్చినవి కాదా?” అని తెలంగాణ రక్షణ సేన వ్యవస్థాపక అధ్యక్షురాలు, కేసీఆర్ కుమార్తె కల్వకుంట్ల కవిత నిలదీశారు. పార్టీ ఖాతాలో ఉన్న ఆ అవినీతి సొమ్మును అమరవీరుల కుటుంబాలకు రూ. కోటి చొప్పున పంచాలని ఆమె డిమాండ్ చేశారు. కాళేశ్వరం అవినీతిలో అనకొండ అయిన హరీశ్‌రావునే బీఆర్ఎస్ ఇంకా ముందు పెడుతోందని, ఇక ఆ పార్టీ బాగుపడదని, జన్మలో అధికారంలోకి రాదని దుయ్యబట్టారు. తాను మళ్లీ బీఆర్ఎస్‌లోకి వెళ్తానంటూ కొందరు తప్పుడు ప్రచారం చేస్తున్నారని, కానీ.. కంఠంలో ప్రాణం ఉన్నంత వరకు మళ్లీ చేరేదే లేదని ఆమె తేల్చిచెప్పారు. బాయిబాట కార్యక్రమంలో భాగంగా గురువారం కొత్తగూడెం పీవీకే–5 ఇంక్లైన్ వద్ద గేట్ మీటింగ్ నిర్వహించిన అనంతరం మీడియాతో మాట్లాడిన ఆమె.. కేటీఆర్, హరీశ్‌రావులను ఉద్దేశించి తీవ్ర వ్యాఖ్యలు చేశారు. “బీఆర్ఎస్ పార్టీని జోడెడ్లలాగా నడపాల్సినోళ్లు.. ఇద్దరూ కూడా దున్నపోతుల్లాగా ప్రజల సమస్యలను మర్చిపోయి అడ్డగోలుగా మిగతా 2లో..

# మూసీ పునరుజ్జీవన ప్రాజెక్ట్ తొలిదశ పనులకు గ్రీన్ సిగ్నల్

- రూ.7,345.12 కోట్ల పరిపాలనా అనుమతులు ఇస్తూ ఉత్తర్వులు

హైదరాబాద్, జూలై 9 (వార్త వేదిక సూర్య):

మూసీ పునరుజ్జీవన ప్రాజెక్ట్ తొలి దశ పనులకు తెలంగాణ ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. మసీ రివర్‌ఫ్రంట్ ప్రాజెక్టుకు రూ. 7,345.12 కోట్ల పరిపాలనా అనుమతులు ఇస్తూ అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది. జోన్‘1ఏ, జోన్‘1బీ ప్రాధాన్య కారిడార్లలో మసీ అభివృద్ధి పనులు చేపట్టనున్నారు. హిమాయత్‌సాగర్ నుంచి బాపూఘాట్ వరకు 9.20 కి.వి., ఉస్మాన్‌సాగర్ నుంచి బాపూ ఘాట్ వరకు 11.80 కి.వి. మేర అభివృద్ధి పనులు కొనసాగనున్నాయి. మొత్తం 21 కి.వి. ప్రాధాన్య స్ట్రెచ్‌లో రివర్‌ఫ్రంట్ పనులు జరుగనున్నాయి. భూసేకరణ వ్యయం మినహా రూ.7,345.12 కోట్లకు ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. ఇందులో ఏడీబీ నుంచి రూ.4,500 కోట్ల రుణాన్ని తీసుకోనుండగా.. మిగతా .2,845.12 కోట్లు ఊఓఆం లేదా Tఉఎఎఅ నుంచి రుణం తీసుకునేందుకు ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. మూసీ రివర్‌ఫ్రంట్ పనులను ఈపీసీ (ఇఖఅ) విధానంలో నిర్వహించనున్నారు. ప్రాజెక్టు పర్యవేక్షణకు ప్రాజెక్ట్ మేనేజ్‌మెంట్ కన్సల్టెన్సీ(ఖఓఅ) నియామకానికి సర్కార్ ఆమోదం తెలిపింది. ఈ మేరకు తదుపరి చర్యలు చేపట్టాలని ఎమఆర్‌డీసీఎల్(ఓఖీఆఅఒ)కు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది.



# వ్యవసాయ రంగానికి పెద్దపీట

- రెండున్నరేళ్లలోనే 35వేల కోట్లు రైతులకు అందచేత
- రైతులకు అవసరమైన సహాయ సహకారాలు అందిస్తున్నాం
- బిఆర్ఎస్ పాలనలో క్రాప్ డ్యామేజ్‌కు కెసిఆర్ ఒక్క పైసా ఇవ్వలేదు
- ఖమ్మం పర్యటనలో డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క



ఖమ్మం, జూలై 9 (వార్త వేదిక సూర్య):

కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన దగ్గర నుంచి వ్యవసాయ రంగానికి పెద్దపీట వేస్తున్నామని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క వ్యాఖ్యానించారు. రైతాంగానికి అవసరమైన సహాయ సహకారాలు అన్ని విధాలుగా అందిస్తున్నామని పేర్కొన్నారు. గురువారం ఖమ్మం జిల్లా చింతకాని మండలం లచ్చగూడెంలో డిప్యూటీ సీఎం పర్యటించి, పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన విడియాతో మాట్లాడారు. చింతకాని మండలం జగన్నాధపురం మత్కేపల్లి క్రాస్ రోడ్డులో రైతు ఆశీర్వాద సభ నిర్వహిస్తున్నామని తెలిపారు. రైతు ఆశీర్వాద సభకు సీఎం రేవంత్‌రెడ్డితో పాటు కేబినెట్ మంత్రులు అందరినీ ఆహ్వానించామని పేర్కొన్నారు. పదేళ్ల పాటు పాలించిన బీఆరఎస్ రైతు భరోసాకు రూ.75 వేల కోట్లు మిగతా 2లో..

## హరీష్‌రావుపై కెసిఆర్‌కు నమ్మకం లేదు

- అందుకే మంత్రి పదవికి దూరం పెట్టారు
- ఎల్‌నినోపై కార్యాచరణ చేపడతున్నాం
- సచివాలయంలో మీడియాతో మంత్రి ఉత్తమ్

హైదరాబాద్, జూలై 9 (వార్త వేదిక సూర్య):

ఇరిగేషన్‌లో హరీశ్‌రావు నిష్ణాతుడైతే వాళ్ల మామ కేసీఆర్ ఆయనను మంత్రి పదవి నుంచి మొదట్లో ఎందుకు తొలగించారని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ప్రశ్నించారు. హరీశ్‌రావుపై కేసీఆర్‌కు నమ్మకం లేకనే మంత్రి పదవి నుంచి తీసేశారని విమర్శించారు. ఈ మేరకు మాజీ మంత్రి హరీశ్‌రావుకి మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి స్టాంగ్ కౌంటర్ ఇచ్చారు. గురువారం సచివాలయంలో విడియాతో మంత్రి ఉత్తమ్ చిట్‌చాట్ చేశారు.మేడిగడ్డ, అన్నారం, సుందిళ్లలో వచ్చే వేసవి మిగతా 2లో..



# కాంగ్రెస్ పని అయిపోయింది..

- ఇప్పుడే ఎన్నికలు వస్తే బీఆర్ఎస్‌దే అధికారం’
- ముఖ్యమంత్రి సొంత సర్వేలోనూ ప్రజా వ్యతిరేకతే బయటపడిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వ్యాఖ్య
- హైదరాబాద్ నేతల సమావేశంలో కీలక వ్యాఖ్యలు..
- ఎస్ఐఆర్‌పై పార్టీ శ్రేణులకు అప్రమత్తంగా ఉండాలని సూచన

హైదరాబాద్, జూలై 9 ( వార్తా వేదిక సూర్య )

తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ పాలనపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత నెలకొందని, ముఖ్యమంత్రి అనుముల రేవంత్‌రెడ్డి చేయించుకున్న సొంత సర్వేలోనూ ఇదే విషయం తేలిందని భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు పేర్కొన్నారు. ఇప్పటికిప్పుడు ఎన్నికలు జరిగితే బీఆర్ఎస్ సుమారు 78 అసెంబ్లీ స్థానాలు గెలిచి ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని ఆ సర్వేలో వెల్లడైందని ఆయన అన్నారు. హైదరాబాద్‌లో జీహెచ్ఎంసీ పరిధి ప్రజాప్రతినిధులు, పార్టీ నేతలతో నిర్వహించిన ప్రత్యేక సమీక్ష సమావేశంలో కేటీఆర్ మాట్లాడారు. సగం పాలనా కాలం పూర్తవుతున్న నేపథ్యంలో ముఖ్యమంత్రి నిర్వహించిన సర్వేతో పాటు పలు మీడియా సంస్థలు, కేంద్ర, రాష్ట్ర ఇంటెలిజెన్స్ విభాగాల ప్రజాభిప్రాయ సేకరణల్లో కూడా కాంగ్రెస్ ప్రభుత్వంపై మిగతా 2లో..





## హైదరాబాద్‌లో బస్తీ దవాఖానలపై ప్రత్యేక నిఘా

- 169 దవాఖానల తనిఖీలకు ప్రత్యేక అధికారుల నియామకం
- వర్షాకాల వ్యాధుల నియంత్రణే లక్ష్యం.. మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశాలు

2లో..

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
శుక్రవారం
10 జులై, 2026
సంపుటి: 2 | సంచిక: 51
Follow:

## బండి భగీరథ్‌కు బెయిల్

హైదరాబాద్, జూలై 9 (వార్త వేదిక సూర్య):

కేంద్రమంత్రి బండి సంజయ్ కుమారుడు భగీరథ్ కు ఊరట లభించింది. పోక్సో కేసులో అతడికి తెలంగాణ హైకోర్టు బెయిల్ మంజూరు చేసింది. షరతులతో కూడిన బెయిల్ ఇచ్చిన ఉన్నత న్యాయస్థానం.. దర్యాప్తునకు సహకరించాలని బండి భగీరథ్‌ను ఆదేశించింది. హైదరాబాద్‌లోని పేట్‌బషీరాబాద్ పీఎస్‌లో అతడిపై పోక్సో కేసు నమోదైంది. మే 16న పోలీసులు అతడిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. బండి భగీరథ్ బెయిల్ పిటిషన్‌పై ఇటీవల వాదనలు ముగియడంతో తీర్పును హైకోర్టు వాయిదా వేసింది. పిటిషనర్ తరఫు న్యాయవాది టి.నిరంజన్‌రెడ్డి వాదనలు వినిపిస్తూ భగీరథ్ విద్యార్థి అని, 45 రోజులకుపైగా జైలులో ఉండటంతో జీవితంలో చాలా కోల్పోయాడన్నారు. పరస్పర అంగీకారంతో జరిగిన దానిపై కేసులు నమోదు చేయడం చెల్లదని.. ఇదే విషయాన్ని హైకోర్టు, సుప్రీంకోర్టులు పలు తీర్పుల్లో వెల్లడించాయన్నారు. బెయిల్ మంజూరు చేస్తే కోర్టు విధించిన షరతులకు కట్టుబడి ఉంటారన్నారు. పబ్లిక్ ప్రాసిక్యూటర్ పల్లె నాగేశ్వరరావు వాదనలు వినిపిస్తూ.. మే 8న ఎఫ్ఐఆర్ నమోదు చేసిన వెంటనే వాంగ్మూలాల సేకరణ మొదలైందన్నారు. దర్యాప్తు దాదాపు పూర్తికావచ్చిందని, గడువులోగా అభియోగ పత్రాన్ని దాఖలు చేస్తామన్నారు. ఈ దశలో బెయిల్ మంజూరు చేస్తే సాక్షులను ప్రభావితం చేస్తారన్నారు. ఇరుపక్షాల వాదనలను విన్న న్యాయమూర్తి జస్టిస్ కె.సుజన భగీరథ్‌కు బెయిల్ మంజూరు చేస్తూ హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసింది.

## బిఆర్ఎస్ రాజ్యసభ నేతగా వద్దిరాజు

- సురేశ్ రెడ్డి పదవీకాలం ముగియడంతో కెసిఆర్ నిర్ణయం

హైదరాబాద్, జూలై 9 (వార్త వేదిక సూర్య):

రాజ్యసభలో బీఆరఎస్ పార్టీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్‌గా ఉన్న ఎంపీ వద్దిరాజు రవిచంద్ర ఫ్లోర్ లీడర్‌గా నియమితుల య్యారు. రాజ్యసభ సభ్యుడుగా, బీఆరఎస్ ఫ్లోర్ లీడర్‌గా ఉన్న కేఆర్ సురేష్ రెడ్డి పదవీకాలం ముగియడంతో బీఆరఎస్ అధినేత కేసీఆర్ ఈ నిర్ణయం తీసుకున్నారు. ఈ సందర్భంగా వద్దిరాజు రవిచంద్రను ఫ్లోర్ లీడర్‌గా నియామకం పట్ల తెలంగాణ మున్నూరు కాపు సంఘం నాయకులు పార్టీ అధినేత కేసీఆర్‌కు ధన్యవాదాలు తెలిపారు. వద్దిరాజు నియామకం బీసీల, తెలంగాణ హక్కుల సాధనలో కీలకంగా మారుతారని సంఘం అధ్యక్షుడు సర్దార్ పుటం పురుషోత్తం పటేల్ అన్నారు. వద్దిరాజు రవిచంద్ర సేవలను గుర్తించి కీలకమైన బాధలు అప్పగించిన కేసీఆర్‌కు మున్నూరు కాపు సమాజం కృతజ్ఞతలు తెలుపుతుందని అన్నారు. తెలంగాణ రాష్ట్రానికి రావలసిన రాజ్యాంగపరమైన హక్కుల సాధనలో వద్దిరాజు కృషి మరింత పెరగడానికి అవకాశం దక్కిందని పేర్కొన్నారు.

## స్పీకర్, మండలి ఛైర్మన్‌తో సిఎస్ భేటీ

హైదరాబాద్, జూలై 9 (వార్త వేదిక సూర్య):

తెలంగాణ నూతన సీఎస్ సంజయ్ జాజు గురువారం తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డిని, శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్‌లను వారివారి నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మండలి చైర్మన్‌కు, అసెంబ్లీ స్పీకర్‌కు సీఎస్ పుష్పగుచ్ఛం అందజేసి ,శాలువాతో సత్కరించారు. అనంతరం వారు సీఎస్‌ను శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శాసన మండలి సెక్రెటరీ డాక్టర్ నరసింహా చార్యులు , వికారాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం అనన్య తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలపడమే లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి)



ప్రారంభించారు. ఈసందర్భంగా ఏర్పాటుచేసిన సభలో ఆయన మాట్లాడారు. యువతలో నైపుణ్యాభివృద్ధి కోసమే.. స్కిల్స్ యనివర్సిటీ నెలకొల్పాం. ఏటా 1.10 లక్షల మంది యువత ఇంజినీరింగ్ పట్టాలతో బయటకి వస్తున్నారు. విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా పరిశ్రమలు రావాలి. బ్లూకాలర్ ఎంప్లాయిస్‌లో కొత్త స్కిల్స్ పెంచేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని అన్నారు. సీతారాంపురం ప్రజల త్యాగాల వల్లే ఇక్కడ పరిశ్రమలు ఏర్పాటయ్యాయని తెలిపారు. గతంలోనూ రంగారెడ్డి జిల్లా ప్రజల త్యాగాల వల్లే ఓఆరఆర్, పరిశ్రమలు వచ్చాయన్నారు. అత్యంత నివాస అనుకూల నగరాల జాబితాలో హైదరాబాద్ ముందుంటుంది. అయినప్పటికీ హైదరాబాద్‌ను కూడా కాలుష్య సమస్య వేధిస్తోంది. 1.34 కోట్ల మంది ఓఆరఆర్ లోపల నివసిస్తున్నారు. ఓఆరఆర్ లోపలున్న పరిశ్రమలను ఓఆరఆర్ వెలుపలకు తరలించాలని నిర్ణయించాం. పెరి అర్బన్ రీజియన్‌లో ప్రత్యేక మాన్యుఫ్యాక్చరింగ్ జోన్లు ఏర్పాటుచేస్తున్నామని అన్నారు. రాష్ట్ర అభివృద్ధి, పెట్టుబడులు, మౌలిక సదుపాయాలు, ఉపాధి అవకాశాలపై ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను వివరించారు. రాజకీయంగా ఎన్ని ఆరోపణలు వచ్చినా తమ ప్రభుత్వం తెలంగాణ అభివృద్ధినే లక్ష్యంగా పెట్టుకుని పనిచేస్తోందని సీఎం అన్నారు. ఎన్నికల సమయంలో రాజకీయాలు ఉంటాయని, ప్రస్తుతం రాష్ట్ర అభివృద్ధికి అందరూ సహకరించాలని ప్రతిపక్షాలను కోరారు. అధికారం కోల్పోయిన బాధ ఉన్నా అభివృద్ధిని అడ్డుకోవద్దని, తమ ప్రభుత్వానికి కొంత సమయం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. దేశ రాజధాని ఢిల్లీలో కాలుష్యం, బెంగళూరు, చెన్నై వంటి నగరాల్లో ట్రాఫిక్ సమస్యలు తీవ్రంగా ఉన్నాయని పేర్కొన్న సీఎం.. అలాంటి పరిస్థితులు హైదరాబాద్‌లో రాకుండా ముందస్తు ప్రణాళికతో పనిచేస్తున్నామని చెప్పారు. అందుకే ఔటర్ రింగ్ రోడ్డు లోపల ఉన్న సుమారు 2,100 చ.కి.వి. ప్రాంతాన్ని ఏరియాగా అభివృద్ధి చేయాలని నిర్ణయించామని తెలిపారు. అలాగే రాష్ట్రాన్ని క్యూర్, ప్యూర్ ప్రాంతాలుగా విభజించి సమతుల అభివృద్ధి సాధించే దిశగా ప్రభుత్వం కార్యాచరణ రూపొందించిందని వెల్లడించారు. దేశ ఆర్థిక వ్యవస్థలో తెలంగాణ 10శాతం వాటా సాధించేలా ప్రణాళికలు అమలు చేస్తున్నామని చెప్పారు. ప్రజల సహకారంతో 2034 నాటికి రాష్ట్రాన్ని1 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మార్చేందుకు కృషి చేస్తున్నామని వివరించారు. ప్రపంచ స్థాయి పెట్టుబడులను ఆకర్షించాలంటే మెరుగైన మౌలిక సదుపాయాలు అవసరమని సీఎం అభిప్రాయ పడ్డారు. యువతకు పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాలు అందించేందుకు అడ్వాన్స్‌డ్ ట్రైనింగ్ సెంటర్లు, స్కిల్స్ యనివర్సిటీ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సీతారాంపూర్‌లో సోలార్ మాడ్యూల్ తయారీ యనిట్ ప్రారంభం కావడం సంతోషకరమని పేర్కొన్న సీఎం.. ఈ ప్రాజెక్టు కోసం భూములు కోల్పోయిన కుటుంబాలకు ఇంటి పట్టాలు ఇవ్వడంతో పాటు ఉపాధి కోసం వ్యాపార సముదాయాలు నిర్మించి అందించాలని జిల్లా కలెక్టర్‌ను ఆదేశించారు. రంగారెడ్డి జిల్లా రైతులు చేసిన త్యాగాల వల్లే ఈ అభివృద్ధి సాధ్యమైందని సీఎం కొనియాడారు. చేవెళ్ల నియోజకవర్గ అభివృద్ధికి ప్రత్యేకంగా నిధులు కేటాయిస్తామని హామీ ఇచ్చారు. అలాగే బుద్వేల్ నుంచి కొడంగల్ వరకు 100 విటర్ల వెడల్పుతో రహదారి నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని వెల్లడించారు. సీతారాంపూర్‌లో నిర్మిస్తున్న ఆలయ ప్రారంభోత్సవానికి త్వరలో మరోసారి వస్తానని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ప్రజల సహకారంతో తెలంగాణను అభివృద్ధి పథంలో మరింత ముందుకు తీసుకెళ్తామని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు.

# ఒలింపిక్స్ లక్ష్యంగా తెలంగాణ పరుగులు

(మొదటి పేజీ తరువాయి)

ఎడ్యుకేషన్ అండ్ స్పోర్ట్స్ యూనివర్సిటీ ని ప్రారంభించారు. యూనివర్సిటీ లోగో, వెబ్‌సైట్‌ను ఆవిష్కరించడంతో పాటు ఫిజికల్ లిటరసీ మిషన్, యంగ్ ఇండియా స్పోర్ట్స్ ఫెలోషిప్, అకడమిక్ కోర్సులను ప్రారంభించారు. పారాఅథ్లెట్ల కోసం జాతీయ ప్రతిభ గుర్తింపు కార్యక్రమం పోస్టర్‌ను ఆవిష్కరించగా, ఆదిత్య మెహతా ఫౌండేషన్, కేంద్ర యువజన వ్యవహారాలు–క్రీడల మంత్రిత్వ శాఖకు చెందిన ఎంవై భారత్‌తో అవగాహన ఒప్పందాలు కుదుర్చుకున్నారు, అలాగే తెలంగాణ స్పోర్ట్స్ నాలెడ్జ్ ఆన్ వీల్స్ కార్యక్రమాన్ని ప్రారంభించిన ప్రభుత్వం, 2026 ఖేలో ఇండియా యూత్ గేమ్స్, నేషనల్ ఇంటర్–డిస్ట్రిక్ట్ జూనియర్ అథ్లెటిక్స్ మీట్‌తో పాటు హాకీ ఇండియా లీగ్, ప్రపంచ పికిల్‌బాల్ లీగ్, ఆర్చరీ ప్రీమియర్ లీగ్, టెన్నిస్ ప్రీమియర్ లీగ్‌లకు తెలంగాణ ఆతిథ్యం ఇవ్వను న్నట్లు ప్రకటించింది. ఈ సందర్భంగా ముఖ్యమం త్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ యువతే దేశ సంపద అని పేర్కొన్నారు. ప్రపంచ దేశాలతో పోలిస్తే ఒలిం పిక్స్‌లో భారత్ వెనుకబడటానికి గత ప్రభుత్వాల వద్ద స్పష్టమైన క్రీడా విధానం లేకపోవడమే ప్రధాన కారణమని అన్నారు. పీటీ ఉష వంటి క్రీడాకారులు తమ ప్రతిభతో దేశానికి గుర్తింపు తీసుకొచ్చారని, క్రీడల ద్వారానే ఆమె రాజ్యసభ సభ్యురాలిగా ఎదిగారని చెప్పారు. తెలంగాణ ప్రభుత్వం క్రీడలకు ప్రత్యేక విధానాన్ని రూపొందించి, పబ్లిక్–ప్రైవేట్ భాగస్వామ్యంతో స్పోర్ట్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేసిందని సీఎం తెలిపారు. రాబోయే రోజుల్లో తెలంగాణను ఒలింపిక్స్‌కు ఆతిథ్యం ఇచ్చే స్థాయికి తీసుకెళ్లడమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. క్రీడల్లో రాణిం చిన వారికి నగదు ప్రోత్సాహకాలు, ప్రభుత్వ ఉద్యో గాలు అందిస్తామని హామీ ఇచ్చారు. డిసెంబర్ 2028 నాటికి తెలంగాణ స్పోర్ట్స్ అకాడ మీని ప్రారంభించి ప్రపంచ స్థాయి క్రీడాకారులను తీర్చి దిద్దేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని పేర్కొన్నా రు. ఈ కార్యక్రమంలో భారత ఒలింపిక్ సంఘం అధ్యక్షురాలు, రాజ్యసభ సభ్యురాలు పీటీ ఉష, మంత్రి వాకిటి శ్రీహరి, మండలి చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారు జితేందర్ రెడ్డి, పుల్లెల గోపీచంద్, స్పోర్ట్స్ యూనివర్సిటీ వైస్ చాన్సలర్ డాక్టర్ జి. కిషోర్, స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డి, ద్రోణాచార్య, అర్జున అవార్డు గ్రహీతలు, ప్రముఖ క్రీడాకారులు, కార్పొరేషన్ చైర్మన్లు, పాల్గొన్నారు.

# వ్యవసాయ రంగానికి పెద్దపీట

(మొదటి పేజీ తరువాయి)

ఖర్చు చేసిందని మల్లు భట్టి విక్రమార్క చెప్పారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసాకు కేవలం రెండున్నరేళ్లలో రూ.35 వేల కోట్లను రైతులకు అందజేసిందని చెప్పుకొచ్చారు. కేసీఆర్ హయాంలో క్రాప్ డ్యామేజ్‌కి ఒక్క రూపాయి కూడా ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం చిత్త శుద్ధితో రైతుల కోసం పని చేస్తోందని స్పష్టం చేశారు. రైతుభరోసా కింద కేవలం తొమ్మిది రోజుల్లో ఎనిమి ది ఎకరాల చొప్పున పూర్తిస్థాయిలో అందరికీ రూ. 8759 కోట్లు ఇచ్చామని వెల్లడించారు. రైతు ఆశీర్వా ద సభలో మరో రూ.1900 కోట్లు రైతు భరోసాకు తొమ్మిది ఎకరాల నుంచి యాభై ఎకరాల వరకూ విడుదల చేయనున్నామని తెలిపారు. అన్నదాతలు రైతు ఆశీర్వాద సభకు పెద్ద సంఖ్యలో తరలి రావాల ని మల్లు భట్టి విక్రమార్క పిలుపునిచ్చారు. ఖమ్మం జిల్లా చింతకాని మండలం జగన్నాథపురంలో రెండు రోజుల పాటు నిర్వహించనున్న మెగా రైతు మేళాను ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ల చైర్మన్లు రాయల నాగేశ్వ రరావు, నాయుడు సత్యనారాయణ, వ్యవసాయ శాఖ డైరెక్టర్ గోపి, జిల్లా కలెక్టర్ దివాకరతో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నా రు. రైతులకు ఆధునిక సాగు పద్ధతులు, ప్రభుత్వ పథకాలు, వ్యవసాయ సాంకేతికతపై అవగాహన కల్పించడమే ఈ మెగా రైతు మేళా ప్రధాన లక్ష్యంగా నిర్వాహకులు తెలిపారు. మెగా రైతు మేళా ప్రాంగణంలోనే శుక్రవారం మధ్యాహ్నం రైతు ఆశీర్వాద సభ నిర్వహించనున్నారు. ఈ సభకు సీఎం రేవంత్ రెడ్డి హాజరుకానున్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న రైతు సంక్షేమ కార్యక్రమాలు, వ్యవసాయ అభివృద్ధి చర్యలపై సీఎం రైతులను ఉద్దేశించి ప్రసంగణించనున్నారు. ఈ సందర్భంగా బీఆరఎస్ ప్రభుత్వంపై భట్టి విక్రమార్క విమర్శలు గుప్పించారు. దశాబ్దాల క్రితం నిర్మించిన నాగార్జునసాగర్, ఎసఆరఎస్పీ, కడెం వంటి ప్రాజెక్టులు ఇప్పటికీ బలంగా ఉన్నాయని, బీఆరఎస్ నిర్మించిన ప్రాజెక్టుల పరిస్థితి రాష్ట్ర ప్రజలకు తెలిసిందేనని వ్యాఖ్యానించారు. ఖమ్మం జిల్లాకు గత ప్రభుత్వాలు తగిన నీటి వనరులు అందించలేదని, ఆ విషయాన్ని చరిత్రతో సహా నిరూపిస్తామని అన్నారు. బీఆరఎస్ ప్రజలను మాటలతో మోసం చేసే పార్టీ అని, 2023 అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల ఫలితాలే అందుకు నిదర్శనమని పేర్కొన్నారు. ప్రస్తుతం ఆ పార్టీ నేతలు జిల్లాల పర్యటనలు చేస్తూ విమర్శలు చేస్తున్నప్పటికీ ప్రజలు నమ్మే పరిస్థితి లేదని భట్టి విక్రమార్క వ్యాఖ్యానించారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ.. ఎల్‌నినో ప్రభావంతో ఈ ఏడాది వర్షపాతం తక్కువగా నమోదవుతోందని, రైతులు పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని పంటల ఎంపిక చేసుకోవాలని సూచించారు. తక్కువ కాలంలో దిగుబడి వచ్చే పంటలు, ఆరుతడి పంటలు, పప్పుధాన్యాల సాగుపై రైతులు దృష్టి సారించాలని కోరారు. నాగార్జునసాగర్‌లో నీటి లభ్యత తక్కువగా ఉన్న నేపథ్యంలో సీతారామ ప్రాజెక్టు, రాజీవ్ లింక్ కెనాల్ ద్వారా వైరా ప్రాజెక్టుకు నీటిని విడుదల చేస్తున్నామని తెలిపారు. ఆ నీరు ఇవాళ లేదా రేపటిలోగా వైరా రిజర్వాయర్‌కు చేరుతుందని వెల్లడించారు. కాంగ్రెస్ ప్రభుత్వం కేవలం తొమ్మిది రోజుల్లోనే రూ.9 వేల కోట్ల రైతు భరోసా నిధులను రైతుల ఖాతాల్లో జమ చేసిందని మంత్రి తుమ్మల పేర్కొన్నారు. మధిర నియోజకవర్గంలోని మొక్కజొన్న రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కోరడంతో రాష్ట్రవ్యాప్తంగా మొక్కజొన్న కొనుగోలు చేపట్టినట్లు తెలిపారు. ప్రకృతి, కేంద్ర ప్రభుత్వ సహకారం పూర్తిస్థాయిలో లేకపోయినా రైతుల కోసం ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందన్నారు. కేంద్రం నుంచి అవసరమైన ఎరువులు సాధించామని, బ్లాక్ మార్కెట్‌ను అరికట్టేందుకు టెక్నాలజీ వినియోగిస్తూ యాప్ ద్వారా యరియా పంపిణీ చేస్తున్నామని చెప్పారు. అలాగే వర్షాల సమాచారాన్ని కూడా సాంకేతికత ద్వారా రైతులకు ఎప్పటికప్పుడు అందిస్తున్నామని వెల్లడించారు. సభలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల కోసం పనిచేయడం లేదని విమర్శించే వారికి లెక్కలతో సహా సమాధానం చెబుతామని అన్నారు. రైతు భరోసా పథకం కింద కేవలం తొమ్మిది రోజుల్లోనే రూ.9 వేల కోట్లను రైతుల ఖాతాల్లో జమ చేసిన ప్రభుత్వం కాంగ్రెస్ మాత్రమేనని పేర్కొన్నారు. వ్యవసాయ యాంత్రీకరణ కోసం ప్రభుత్వం వేల కోట్ల రూపాయలు వెచ్చిస్తోందని, రైతుల ఆదాయం పెరిగేలా చర్యలు తీసుకుంటోందన్నారు.

## ఆ 1400 కోట్లు ఆంధ్రా కాంట్రాక్టర్లు ఇచ్చినవి కావా?

(మొదటి పేజీ తరువాయి)

అవినీతిపరులను కాపాడుతున్నారు'' అని నిప్పులు చెరిగారు. ''ఇంగ్లిష్ పేపర్లలో నా గురించి వార్తలు వస్తే కేటీఆర్ ఢిల్లీకి ఫోన్ చేసి 'ఎందుకేస్తారు?' అని ఇంగ్లిష్‌లో అడుగుతాడ ట. వాళ్లు ఫోన్ చేసి చెప్తారు నాకు.. ఇంత సిగ్గులేని వ్యవ హారమెందుకు?'' అని నిలదీశారు. తల్లి, చెల్లె అనే సభ్యత మరి చి బీఆర్ఎస్ సోషల్ మీడియాలో ఇష్టానుసారం కామెంట్లు చేస్తున్నారని ఆవేదన వెలిబుచ్చిన కవిత.. ''సభ్యత మరిచి తిడితే కాళ్లు విరగొట్టి చేతుల్లో పెడతాం బిడ్డా'' అని హెచ్చరించారు.

**20 నుంచి గోదావరిఖనిలో నిరాహార దీక్షకు నిర్ణయం**

తెలంగాణ రాష్ట్ర సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత గురువారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం ఏరియా లోని పీవీకే5 భూగర్భగనిని సందర్శించారు. గని ఆవరణలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె కార్మికులను ఉద్దేశించి మాట్లాడారు. 'సింగరేణిలో మెడికల్ బోర్డు ఏర్పాటు చేయాలని కోరుతూ ఈ నెల 20 నుంచి గోదావరిఖనిలో నిరాహార దీక్ష చేపడతాం. రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే సింగరేణికి రావాల్సిన బకాయిలను తక్షణమే చెల్లించాలి. కార్మికుల పట్ల చిత్తశుద్ధి ఉంటే కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు రాష్ట్ర శాసన సభలో నాలుగు లేబర్ కోడ్‌లకు వ్యతిరేకంగా తీర్మానం చేయించాలి. కార్మికులకు హెచఎంఎస్ ఎప్పుడూ అండగా ఉంటుంది. కాంట్రాక్టు కార్మికులకు కనీస వేతనాలు చెల్లించాల్సి ఉండగా.. నామమాత్రపు జీతాలు ఇస్తున్నారని కవిత మండిపడ్డారు.

## హరీష్‌రావుపై కెసిఆర్‌కు నమ్మకం లేదు

(మొదటి పేజీ తరువాయి)

వరకు రిపేర్లు పూర్తి అవుతాయని తెలిపారు. బ్యారేజీలో డ్యామేజీల మరమ్మతులు చేయడానికి తాము చిత్తశుద్ధితో పని చేస్తున్నామని స్పష్టం చేశారు. హరీశ్‌రావు తనకు మంత్రి పదవి ఇవ్వాలని అంటున్నారని.. కాంగ్రెస్ నేత జగ్గారెడ్డి చెప్పినట్లుగా హరీశ్‌రావు తమ పార్టీలో చేరుతారా? అని ప్రశ్నించారు. హరీశ్‌రావు వ్యాఖ్యలపై సరైన సమయంలో సవివరంగా తాము సమాధానం చెబుతామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. ఇకపోతే ఎల్‌నినో ప్రభావంపై రాష్ట్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. సచివాలయంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధ్యక్షతన ఉన్నతస్థాయి సవిక్ష జరిగింది. ఈ సందర్భంగా జిల్లాల వారీగా కార్యాచరణకు మంత్రి ఆదేశాలు జారీ చేశారు. రైతులు ఆందోళన చెందవద్దని అన్నారు. ప్రతి పరిస్థితినీ ప్రభుత్వం పర్యవేక్షిస్తోందన్నారు. గ్రామసభల ద్వారా ఎల్‌నినోపై చైతన్యం కల్పిస్తామన్నారు. శాస్త్రవేత్తల సూచనలతో పంటల ఎంపిక చేసుకోవాలని, ప్రతి రైతుకు సాంకేతిక సలహాలు ఇవ్వనున్నట్లు తెలిపారు. రిజర్వాయర్ల నీటి లభ్యతపై ప్రత్యేక దృష్టి సారించనున్నట్లు మంత్రి తెలిపారు. సాగునీటి వినియోగం శాస్త్రీయంగా నిర్వహిస్తామన్నారు. ఎరువుల కొరత లేకుండా చర్యలు తీసుకోనున్నట్లు చెప్పారు. ప్రతి జిల్లాలో నిరంతరం సవిక్ష నిర్వహించనున్నట్లు తెలిపారు. వదంతులను నమ్మొద్దని.. అధికారుల సూచనలు పాటించాలని రైతులకు సూచించారు. ఎల్‌నినో సవాళ్లను ఎదుర్కొనేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. ప్రత్యామ్నాయ పంటలపై రైతులకు అవగాహన కల్పిస్తామన్నారు. రైతు సంక్షేమమే ప్రభుత్వ తొలి ప్రాధాన్యం అని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సమావేశానికి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, వర్చువల్‌గా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు హాజరయ్యారు.

## 'కాంగ్రెస్ పని అయిపోయింది..'

(మొదటి పేజీ తరువాయి)

ప్రజా వ్యతిరేకత స్పష్టంగా వ్యక్తమైందని ఆయన పేర్కొన్నారు. ప్రజలు మరోసారి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావును ముఖ్యమంత్రిగా చూడాలని కోరుకుంటున్నట్లు సర్వేలు వెల్లడించాయని చెప్పారు. సొంత సర్వేల్లో వచ్చిన ఫలితాలను జీర్ణించుకోలేక ముఖ్యమంత్రి గత కొన్ని రోజులుగా అడ్డగోలుగా వ్యాఖ్యలు చేస్తున్నారని, ప్రభుత్వ వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకే కాళేశ్వరం, రైతు బంధు తదితర అంశాలపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని కేటీఆర్ ఆరోపించారు. ఇచ్చిన గ్యారంటీలు, డిక్లరేషన్లు, ఎన్నికల హామీల అమలులో కాంగ్రెస్ పూర్తిగా విఫలమైందని, దీంతో అన్ని వర్గాల ప్రజలు ఆ పార్టీపై విశ్వాసం కోల్పోయారని విమర్శించారు. కాంగ్రెస్‌కు ప్రత్యామ్నాయంగా రాష్ట్ర ప్రజలు స్పష్టంగా బీఆర్ఎస్ వైపే చూస్తున్నారని, బీజేపీకి కూడా అవకాశం ఇవ్వాలనే భావన ప్రజల్లో లేదన్నారు. కాంగ్రెస్ పార్టీ తిరిగి పుంజుకునే పరిస్థితి లేదని, ఎన్ని ప్రయత్నాలు చేసినా ప్రజా మద్దతు పొందడం కష్టమేనని వ్యాఖ్యానించారు. అనంతరం జీహెచ్ఎంసీ పరిధిలో కొనసాగుతున్న ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమంపై పార్టీ నేతలకు కేటీఆర్ దిశానిర్దేశం చేశారు. కార్యక్రమం మందకొడిగా సాగుతోందని, బూత్ లెవల్ అధికారులకు తగిన శిక్షణ లేకపోవడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు ఫీడ్‌బ్యాక్ వస్తోందని చెప్పారు. హైదరాబాద్ వంటి జనసాంద్రత ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో ఓటరు నమోదు, ఫారాల పంపిణీ ప్రక్రియను పార్టీ నాయకులు నిశితంగా పర్యవేక్షించాలని సూచించారు. ఒక వ్యక్తికి ఒకే ఓటు ఉండాలన్న రాజ్యాంగ స్ఫూర్తిని కాపాడాలని, దొంగ ఓట్లు, డబుల్ ఓట్ల నమోదును అడ్డుకోవాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ కార్యకర్తలు, మద్దతుదారుల ఓట్లు తొలగిపోకుండా ప్రతి నియోజకవర్గంలో పార్టీ నియమించిన బూత్ లెవల్ అసిస్టెంట్లతో సమన్వయం చేసుకుని పనిచేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్తో పాటు హైదరాబాద్ నగరానికి చెందిన ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు, నియోజకవర్గ ఇన్‌చార్జులు, సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

# హైదరాబాద్‌లో బస్తీ దవాఖానలపై ప్రత్యేక నిఘా

- 169 దవాఖానల తనిఖీలకు ప్రత్యేక అధికారుల నియామకం
- వర్షాకాల వ్యాధుల నియంత్రణే లక్ష్యం..
- మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశాలు

హైదరాబాద్, జూలై 9 ( వార్తా వేదిక సూర్య )

వర్షాకాలంలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడంతో పాటు డెంగ్యూ, మలేరియా, వైరల్ జ్వరాల నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించిన రాష్ట్ర ప్రభుత్వం, హైదరాబాద్ జిల్లాలోని 169 బస్తీ దవాఖానల పనితీరును క్షేత్రస్థాయిలో సమీక్షించేందుకు ప్రత్యేక అధికారులను నియమించింది. ఈ విషయాన్ని హైదరాబాద్ ఇన్‌చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు. ఈ నెల 10వ తేదీ నుంచి ప్రత్యేక తనిఖీలు ప్రారంభం కానున్నాయని, తాను, జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్వీ కర్ణన్, హైదరాబాద్ జిల్లా కలెక్టర్ డా. ప్రియాంక అలా కలిసి రానున్న రెండు మూడు రోజుల పాటు ఎంపిక చేసిన కీలక బస్తీ దవాఖానలను స్వయంగా తనిఖీ చేస్తామని మంత్రి తెలిపారు. వర్షాకాల సీజన్ నేపథ్యంలో సీజనల్ వ్యాధులను సమర్థంగా ఎదుర్కొనేందుకు బస్తీ దవాఖానలను మరింత బలోపేతం చేయడం, ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకోవడమే ఈ ప్రత్యేక పర్యవేక్షణ లక్ష్యమన్నారు. వైద్యులు, సిబ్బంది పూర్తి



స్థాయిలో అందుబాటులో ఉండాలని, రోగులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. మందుల నిల్వలు, ప్రయోగశాల సేవలు, పరిశుభ్రత, మౌలిక సదుపాయాలు, రోగుల సేవల నాణ్యత వంటి అంశాలను అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి లోపాలను వెంటనే సరిదిద్దాలని మంత్రి సూచించారు. ప్రజలకు అందుబాటులో ఉండే ప్రాథమిక వైద్య సేవల కేంద్రాలుగా బస్తీ దవాఖానలు కీలక పాత్ర పోషిస్తున్నాయని, ప్రతి దవాఖాన ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టేలా పనిచేయాలని పేర్కొన్నారు. హైదరాబాద్ జిల్లాలోని ప్రతి నియోజకవర్గంలో స్థానిక ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు, కార్పొరేటర్లు, ఇతర ప్రజాప్రతినిధులు తమ పరిధిలోని బస్తీ దవాఖానలను సందర్శించి పరిస్థితులను సమీక్షించాలని, ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందేలా అధికారులతో సమన్వయం చేసుకోవాలని మంత్రి కోరారు. ప్రజల ఆరోగ్య రక్షణకు ప్రభుత్వం అత్యున్నత ప్రాధాన్యత ఇస్తోందని, బస్తీ దవాఖానలను మరింత సమర్థవంతంగా తీర్చిదిద్దేందుకు అవసరమైన అన్ని చర్యలు నిరంతరం కొనసాగుతాయని మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు.




## ప్రభుత్వ పాఠశాలను తనిఖీ చేసిన మాజీ కార్పొరేటర్ - కంది శైలజ శ్రీకాంత్

సికింద్రాబాద్, జూలై 09(వార్త వేదిక సూర్య)




బౌద్ధనగర్ డివిజన్ పరిధిలోని అంబర్‌నగర్ కట్ట ప్రాంతంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలను గురువారం మాజీ కార్పొరేటర్ కంది శైలజ శ్రీకాంత్ సందర్శించి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలోని మౌలిక వసతులు, విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలు, పాఠశాల నిర్వహణ తదితర అంశాలను పరిశీలించారు. అనంతరం ఉపాధ్యాయులు, విద్యార్థులతో మాట్లాడి వారికి ఎదురవుతున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్ కంది శైలజ శ్రీకాంత్ మాట్లాడుతూ... పాఠశాలకు సంబంధించిన ఎలాంటి సమస్యలైనా తన దృష్టికి తీసుకురావాలని, వాటిని సంబంధిత అధికారులతో చర్చించి వీలైనంత త్వరగా పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం విద్యార్థులు తమకు స్వచ్ఛమైన తాగునీటి సౌకర్యం అవసరమని ఆమె దృష్టికి తీసుకురాగా, వెంటనే స్పందించిన కంది శైలజ శ్రీకాంత్ పాఠశాలలో వాటర్ ప్యూరిఫైయర్ ఏర్పాటు చేయిస్తానని హామీ ఇచ్చారు. అనంతరం ఎస్ఐఆర్ కార్యక్రమంలో బభాగంగా మాజీ డిప్యూటీ స్పీకర్ సికింద్రాబాద్ శాసనసభ్యులు తీగుళ్ళ పద్మారావు గౌడ్ ఆదేశాల మేరకు డివిజన్ పరిధిలోని ఇంటి ఇంటికి తిరుగుతూ ఎస్ఐఆర్ కార్యక్రమం పై ప్రజలకు అవగాహన కల్పిస్తు ఎన్యూమరేషన్ పాత్రలను అందచేశారు. ఈ కార్యక్రమంలో రాజేష్ , భరత్, బాబా, ఇమ్రాన్, బాకర్, ముజఫర్, నితీష్, స్థానిక పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు ఉన్నారు.

## ఆదర్శ చేనేత సహకార సంఘం నూతన పాలకవర్గం ఏకగ్రీవ ఎన్నిక

**- అధ్యక్షులుగా పున్న కృష్ణయ్య**

రాజేంద్రనగర్, జులై 09 ( వార్త వేదిక సూర్య ) :



మైలర్‌దేవ్‌పల్లి డివిజన్ పరిధిలోని ఆదర్శ కాలనీలో గల 'ఆదర్శ చేనేత పారిశ్రామిక సహకార ఉత్పత్తి మరియు విక్రయ సంఘం(లిమిటెడ్), కార్వాన్--హైదరాబాద్' నూతన పాలకవర్గ ఎన్నికలు నిర్వహించారు . ఎన్నికల అధికారి హరి శంకరన్ పర్యవేక్షణలో సభ్యులందరి ఆమోదంతో ఈ ఎన్నికల ప్రక్రియ అత్యంత ప్రశాంతమైన వాతావరణంలో ముగిసింది. సంఘం అధ్యక్షులు గా పున్న కృష్ణయ్య, ఉపాధ్యక్షుడిగా పున్న నరేష్, కార్యదర్శిగా దోర్నాల పావని, కోశాధికారిగా ఏదిరే వెంకటేష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. పాలకవర్గ సభ్యులుగా పోగుల నరేష్, భూపతి కృష్ణ, కార్డన్ రమేష్, మాసిని వనజ, గుజ్జరీ బాలమణి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు పున్న కృష్ణయ్య మాట్లాడుతూ, తనపై విశ్వాసం ఉంచి ఏకగ్రీవంగా ఎన్నుకున్న సంఘ సభ్యులందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. చేనేత కార్మికుల సంక్షేమం, సంఘం ఆర్థిక బలోపేతం, ఉత్పత్తులకు మార్కెట్‌లో మెరుగైన అవకాశాలు కల్పించడం మరియు సభ్యుల సమస్యల పరిష్కారం కోసం నూతన పాలకవర్గం సమష్టిగా కృషి చేస్తుందని హామీ ఇచ్చారు. ?ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు క్షేత్రస్థాయిలో ప్రతి చేనేత కార్మికుడికి చేరేలా ప్రత్యేక చర్యలు తీసుకుంటామని, సంఘాన్ని మరింత ప్రగతి పథంలో నడిపించేందుకు సభ్యులందరి సహకారం అవసరమని ఆయన కోరారు. అనంతరం నూతన పాలకవర్గ సభ్యులను సంఘ సభ్యులు, స్థానిక ప్రముఖులు ఘనంగా అభినందించి, శుభాకాంక్షలు తెలియజేశారు.

## బాబుల్ రెడ్డి నగర్ శ్రీ పోచమ్మ దేవాలయానికి బోనాల ఉత్సవాల నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యే టి. ప్రకాష్ గౌడ్‌కు వినతి

రాజేంద్రనగర్, జులై 09 ( వార్త వేదిక సూర్య ) :



వచ్చేనెల నిర్వహించనున్న తెలంగాణ రాష్ట్ర ప్రతిష్టాత్మక ఆధ్యాత్మిక వేడుక బోనాల మహోత్సవాల సందర్భంగా ఎండోమెంట్స్ శాఖ రాష్ట్రంలోని వివిధ దేవాలయాలకు ప్రత్యేక నిధులు మంజూరు చేస్తున్న నేపథ్యంలో, రాజేంద్రనగర్ నియోజకవర్గంలోని బాబుల్ రెడ్డి నగర్ శ్రీ పోచమ్మ దేవాలయానికి కూడా తగినంత నిధులు కేటాయించాలని స్థానిక ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు ఎమ్మెల్యే టి. ప్రకాష్ గౌడ్ ని కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ, బాబుల్ రెడ్డి నగర్ శ్రీ పోచమ్మ దేవాలయం పరిసర ప్రాంత ప్రజలకు ఎంతో ఆరాధ్య దైవంగా నిలిచిందని, ప్రతి సంవత్సరం బోనాల ఉత్సవాలను వేలాది మంది భక్తులు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తారని తెలిపారు. ఈ ఏడాది కూడా బోనాల ఉత్సవాలను మరింత వైభవంగా నిర్వహించేందుకు ప్రభుత్వం నుంచి ప్రత్యేక నిధులు మంజూరు చేయాలని కోరారు. అలాగే ఆలయ అభివృద్ధి, భక్తులకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పన, ఉత్సవాల నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లు చేయడానికి ప్రభుత్వం సహకారం అందించాలని ఎమ్మెల్యేను అభ్యర్థించారు. ఈ వినతిపై ఎమ్మెల్యే టి. ప్రకాష్ గౌడ్ సానుకూలంగా స్పందించి, సంబంధిత అధికారులతో మాట్లాడి దేవాలయానికి నిధులు మంజూరు అయ్యేలా తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సోమ శ్రీనివాస్, దేవాలయ అధ్యక్షుడు శంకర్, సందుల హనుమంత్, ఓం ప్రకాష్, వెంకటయ్య, బాలరాజు, మల్లేష్, విజయలక్ష్మి, శోభ, నవీన్, కృష్ణ, పి. శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## 38 ఏళ్ల తర్వాత ఒకేచోట చేరిన శివరాంపల్లి జిల్లా పరిషత్ హై స్కూల్ 1988--89 బ్యాచ్ స్కూల్ మిత్రులు






రాజేంద్రనగర్, జులై 09 ( వార్త వేదిక సూర్య ) :

కాలం గడిచినా పాఠశాల స్నేహబంధాలు చిరస్థాయిగా నిలిచిపోతాయనడానికి శివరాంపల్లి జెడ్పీహెచ్ఎస్ (ప్రభుత్వ ఉన్నత పాఠశాల) 1988--1989 బ్యాచ్ విద్యార్థుల కలయిక నిదర్శనంగా నిలిచింది. సుమారు 38 సంవత్సరాల అనంతరం అదే బ్యాచ్‌కు చెందిన స్కూల్ మిత్రులు బాబుల్ రెడ్డి నగర్‌లోని సోమ శ్రీనివాస్ కార్యాలయంలో ఆప్యాయంగా కలుసుకుని ఆనాటి మధుర జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థి దశలో జరిగిన అనుభవాలు, గురువుల బోధనలు, తరగతి గదుల్లోని సరదా సంఘటనలు, క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలను స్మరించుకుంటూ సుదీర్ఘంగా ముచ్చటించారు. ప్రస్తుతం వివిధ రంగాల్లో స్థిరపడిన మిత్రులు ఒకరినొకరు ఆత్మీయంగా పలకరించుకుని, తమ జీవిత ప్రయాణాలను పంచుకున్నారు. స్నేహబంధం అనేది కాలంతో కొలవలేనిదని, నిజమైన స్నేహం ఎన్ని సంవత్సరాలు గడిచినా చెక్కుచెదరదని ఈ కలయిక మరోసారి చాటిచెప్పింది. ఇలాంటి సమావేశాలు పాత జ్ఞాపకాలను పదిలం చేయడంతో పాటు, భావితరాలకు స్నేహం, అనుబంధాల విలువను తెలియజేస్తాయని పలువురు అభిప్రాయ పడ్డారు. ఈ సందర్భంగా ప్రతి ఏడాది ఇలాంటి స్నేహ సమ్మేళనాన్ని నిర్వహించాలని, అందరూ పరస్పర సహకారంతో ముందుకు సాగాలని మిత్రులు నిర్ణయించారు. ఈ ఆత్మీయ కలయిక అందరి హృదయాల్లో చిరస్మరణీయంగా నిలిచిపోయింది.

## ఎస్ఐఆర్ ప్రక్రియలో అధికారులకు చేయూతగా బీజేపీ హెల్ప్ డెస్క్

**- హైదర్‌గూడలో ఓటర్లకు ఉచిత సహాయ సేవలు**




రాజేంద్రనగర్, జులై 09 ( వార్త వేదిక సూర్య ) :

రాజేంద్రనగర్ నియోజకవర్గ పరిధిలో జరుగుతున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) కార్యక్రమానికి చేయూతగా హైదర్‌గూడ బస్టాప్ వద్ద భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ప్రత్యేక హెల్ప్ డెస్క్‌ను ఏర్పాటు చేశారు. ఎస్ఐఆర్ విధానం సంక్లిష్టంగా ఉండడంతో ఓటర్ల సందేహాలను నివృత్తి చేయడం, ఎన్యుమరేషన్ ఫారాల పంపిణీ, ఫారాలు సక్రమంగా నింపడం, అవసరమైన వివరాలను పూర్తి చేయడంలో బూత్ లెవల్ అధికారులు అధిక పనిభారాన్ని ఎదుర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో అధికారులకు సహకారం అందించడంతో పాటు ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సేవలు అందించేందుకు రాజకీయ పార్టీలు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు ముందుకు వస్తున్నారు. ఇందులో భాగంగా హైదర్‌గూడ బస్టాప్ వద్ద ఏర్పాటు చేసిన బీజేపీ హెల్ప్ డెస్క్‌లో ఓటర్లకు ఫారాల పూరణ, అవసరమైన మార్గదర్శకాలు, సందేహాల నివృత్తి వంటి సేవలను ఉచితంగా అందిస్తున్నారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల పార్లమెంట్ కన్వీనర్ నారగూడెం మల్లారెడ్డి, ప్రముఖ సామాజిక సేవా కార్యకర్త మ్యాడం మధుసూదన్, నల్లింగ్ రమేష్, బీట్కూరి సతీష్, సులిగె శ్రీనివాస్, కైల రవీందర్ రెడ్డి, రామ్ రెడ్డి తదితర సామాజిక సేవా కార్యకర్తలు స్వచ్ఛందంగా పాల్గొని ఓటర్లకు సహాయం అందించారు. అదేవిధంగా రంగారెడ్డి జిల్లా బీజేపీ కార్యాలయ కార్యదర్శి, బీఎల్ఏ-2, శక్తి కేంద్రం ఇంచార్జి సాబాధ విజయ్ కుమార్, అత్తాపూర్ డివిజన్ బీజేపీ క్రియాశీల సభ్యురాలు సాబాధ స్వప్న ఓటర్ల ఎన్యుమరేషన్ ఫారాలను నింపించి సంబంధిత బీఎల్‌వోలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో బూత్ లెవల్ అధికారులు నిషిత, మౌనిక, సాయి ప్రభు గౌడ్ పాల్గొని ఓటర్లకు అవసరమైన సూచనలు అందిస్తూ ఎస్ఐఆర్ ప్రక్రియను సజావుగా నిర్వహించేందుకు కృషి చేశారు. స్థానికులు ఈ హెల్ప్ డెస్క్ ద్వారా వేగవంతంగా సేవలు అందుతున్నాయని, ఓటర్లకు ఇది ఎంతో ఉపయోగకరంగా మారిందని అభిప్రాయం వ్యక్తం చేశారు.

## క్షేత్రస్థాయిలో ఓటర్ల నమోదు ప్రక్రియ పరిశీలన



**ప్రతి ఓటరు వివరాలు సక్రమంగా నమోదు చేసుకోవాలి**

**బాబుల్ రెడ్డి నగర్ సహాయ కేంద్రంలో ఓటర్లకు అవగాహన కల్పించిన తోకల శ్రీనివాస్ రెడ్డి**

రాజేంద్రనగర్, జులై 09 ( వార్త వేదిక సూర్య ) :

రాజేంద్రనగర్ నియోజకవర్గం పరిధిలోని బాబుల్ రెడ్డి నగర్‌లో భారత ఎన్నికల సంఘం నిర్వహిస్తున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) కార్యక్రమానికి సహాయంగా ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్‌ను తెలంగాణ రాష్ట్ర బీజేపీ కార్యవర్గ సభ్యులు, రాజేంద్రనగర్ నియోజకవర్గ నాయకులు తోకల శ్రీనివాస్ రెడ్డి సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా స్టాల్‌కు వచ్చిన ఓటర్లతో మాట్లాడిన తోకల శ్రీనివాస్ రెడ్డి, ఎన్యుమరేషన్ ఫారాలు నింపే విధానంపై అవగాహన కల్పించి, వారి సందేహాలను నివృత్తి చేశారు. ప్రతి అర్హత కలిగిన ఓటరు తమ వ్యక్తిగత వివరాలను సక్రమంగా నమోదు చేసి, నిర్దేశిత గడువులోగా సంబంధిత బూత్ లెవల్ ఆఫీసర్ (బీఎల్ఓ) కు సమర్పించాలని సూచించారు.

ముఖ్యంగా ఇతర రాష్ట్రాల నుంచి ఉపాధి, ఉద్యోగాలు తదితర కారణాలతో రాజేంద్రనగర్ నియోజకవర్గంలో నివసిస్తున్న ఓటర్లు ఎన్యుమరేషన్ ఫారాలు నింపడంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన పేర్కొన్నారు. అలాంటి వారికి ఏర్పాటు చేసిన ఎస్ఐఆర్ సహాయ కేంద్రాలు ఎంతో ఉపయోగకరంగా ఉండి, ఫారాలను తప్పులు లేకుండా సులభంగా పూర్తి చేయడానికి దోహదపడతాయని తెలిపారు.

భారత ఎన్నికల సంఘం చేపట్టిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) కార్యక్రమం ఓటరు జాబితాను మరింత పారదర్శకంగా, ఖచ్చితంగా రూపొందించేందుకు కీలకమని తోకల శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ప్రతి అర్హత కలిగిన ఓటరు ఈ ప్రక్రియలో భాగస్వామ్యం కావాలని, ఏవైనా సందేహాలు లేదా సాంకేతిక సమస్యలు ఎదురైతే సమీపంలోని ఎస్ఐఆర్ సహాయ కేంద్రాలను సంప్రదించి అవసరమైన మార్గదర్శకత్వం పొందాలని ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో జి. పాండు యాదవ్, సంతూ గౌడ్, రమేష్ రెడ్డి, చెన్నమ్మ, గోపాల్ నాయక్, శంకర్ రెడ్డి, రాజ్ స్వామి, కిరణ్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ రాజ్యంలో నెరవేరినా పేదోడి సొంతి ఇంటి కల



మహేశ్వరం జూలై 9 వార్త వేదిక సూర్య

మహేశ్వరం మండలం గంగారం గ్రామపంచాయతీ పరిధిలోని గంగారం తండా మునవత్ బుజ్జి నీల్య నాయక్,నూతన ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశనికి హాజరైన సర్పంచ్ దేవేందర్ నాయక్,

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఆధ్వర్యంలో ప్రతి గ్రామాలలో ఇంద్రమ్మ ఇల్లు ప్రతి ఒక్కరు ఉపయోగించుకోవాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఆదేశాలతో ప్రతి ఒక్క పథకాలు గ్రామ ప్రజలకు చేరే విధంగా సర్పంచులు పనిచేయాలని ఉచిత బస్సు, ఉచిత కరెంటు ఇంద్రమ్మ ఇల్లు రైతుబంధు రైతులకు రెండు లక్షల రుణమాఫీ పల్లె పల్లెకు పథకాలు అందియాలని మహేశ్వరం నియోజవర్గం ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి, ఆధ్వర్యంలో మహేశ్వరం మండలం మరింత అభివృద్ధి చెందుతుందన్నారు, గవర్నమెంట్ పథకాలు ప్రతి ఒక్క విలేజ్లో ఉపయోగించుకోవాలని తెలిపారు, గ్రామ ప్రజలు ఓటర్ ఐడి ప్రతి ఒక్కరు ఉపయోగించుకోవాలని గ్రామ ప్రజలకు మనవి ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు గ్రామ సర్పంచ్ దేవేందర్ నాయక్,ఉపసర్పంచ్ మహేందర్, విలేజ్ సెక్రటరీ మహేష్, వార్డ్ మెంబర్స్ ఏం రవి ఏం మోహన్ నాయక్ ఎం ధర్మ ఎం దేవా కే రాజు జ్యోతి గోపి లావణ్య శ్రీనివాస్ బుజ్జి నీలియ ఎం రాజా ఎం శ్రీనివాస్ ఎం శాంతి గ్రామ పెద్దలు పాల్గొన్నారు,

## ఈనెల 13 లోగా పేర్లు నమోదు

వార్తా వేదిక సూర్య దినపత్రిక --- ( వనపర్తి )

జర్నలిస్టులకు రెండు రోజులపాటు ఉచిత శిక్షణ ఇవ్వనట్లు వనపర్తి జిల్లా డీపీఆర్‌ఏ సీతారాం నాయక్ తెలిపారు.

ఆయన మాట్లాడుతూ.. ఈనెల 19, 20న హైదరాబాద్ నాంపల్లి ఆడిటోరియంలో జర్నలిస్టులకు శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. ఆసక్తి కలిగిన జర్నలిస్టులు ఈనెల 13 లోగా 99517 11832 ఫోన్ చేసి పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు. శిక్షణ కాలంలో భోజనంతో పాటు ఒక్కొక్కరికి రూ. 500 ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు.





## ఘనంగా శ్రీ నల్లపోచమ్మ దేవాలయ మహాకుంభాభిషేకం

**- వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే టి. ప్రకాష్ గౌడ్**

**- భక్తిశ్రద్ధల మధ్య వైభవంగా పునఃప్రతిష్ఠ మహోత్సవం**

రాజేంద్రనగర్ జులై 09 ( వార్త వేదిక సూర్య ) :

రాజేంద్రనగర్ నియోజకవర్గం హైదర్‌గూడ (ఎర్రబోడ)లోని శ్రీశ్రీశ్రీ నల్లపోచమ్మ దేవాలయ పునఃప్రతిష్ఠ, మహాకుంభాభిషేక మహోత్సవం గురువారం భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా జరిగింది. ఎమ్మెల్యే టి. ప్రకాష్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆదిలాబాద్‌కు చెందిన శ్రీరామచంద్ర గోపాలకృష్ణ మఠం 10వ మఠాధిపతి శ్రీ యోగానంద సరస్వతి స్వామిజీ ఆధ్వర్యంలో యంత్ర ప్రతిష్ఠ, ప్రాణ ప్రతిష్ఠ, హవనాలు, మహాకుంభాభిషేకం శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఉదయం నుంచే భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి పూజల్లో పాల్గొన్నారు. ఆలయ ప్రాంగణం విద్యుత్, పుష్పాలంకరణలతో శోభాయ మానంగా మారగా, కార్యక్రమం విజయవంతంగా నిర్వహించిన ఆలయ కమిటీని ఎమ్మెల్యే అభినందించారు.

## ఎస్ఐఆర్‌లో ప్రతి అర్హ ఓటరికి న్యాయం చేయాలి: తెలంగాణ రక్షణ సేన నాయకుడు తిమ్మప్ప

రాజేంద్రనగర్, జులై 09 ( వార్త వేదిక సూర్య ) :



స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) కార్యక్రమాన్ని పారదర్శకంగా, నిష్పక్షపాతంగా నిర్వహించి ప్రతి అర్హ ఓటరికి న్యాయం చేయాలని తెలంగాణ రక్షణ సేన నాయకుడు తిమ్మప్ప కోరారు. బూత్ లెవల్ ఆఫీసర్లు (బీఎల్ఓలు) ప్రతి ఇంటిని సందర్శించి ఓటరు జాబితాను క్షుణ్ణంగా పరిశీలించాలని, అర్హులైన ఓటర్ల పేర్లు ఎట్టి పరిస్థితుల్లోనూ తొలగించకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కొత్తగా ఓటు హక్కు పొందిన యువత పేర్ల నమోదు, చిరునామా మార్పులు, ఇతర సవరణలను త్వరితగతిన పూర్తి చేయాలని అన్నారు. ఓటు హక్కు ప్రతి పౌరుని రాజ్యాంగబద్ధమైన హక్కు అని పేర్కొన్న తిమ్మప్ప, ఎస్ఐఆర్ ప్రక్రియలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు అవసరమైన సహకారం అందించాలని కోరారు. ప్రతి అర్హ ఓటరికి న్యాయం జరిగేలా ఎన్నికల అధికారులు ప్రత్యేక శ్రద్ధతో విధులు నిర్వహించాలని విజ్ఞప్తి చేశారు.

## ఆదర్శ కాలనీలో వీధి దీపాల సమస్యను తక్షణమే పరిష్కరించాలి: స్థానికులు, కార్మికుల డిమాండ్

రాజేంద్రనగర్, జులై 09 ( వార్త వేదిక సూర్య ) :




మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ పరిధిలోని ఆదర్శ కాలనీలో నెలకొన్న వీధి దీపాల సమస్య, అధ్వాన్నపు రోడ్డుపై సంబంధిత జి హెచ్ ఎం సి మరియు విద్యుత్ శాఖ అధికారులు తక్షణమే స్పందించి చర్యలు తీసుకోవాలని ఆదర్శ కాలనీ నివాసితులు, ప్రయాణికులు మరియు కార్మికులు సంయుక్తంగా డిమాండ్ చేస్తున్నారు. ?ఈ సందర్భంగా కాలనీ ప్రతినిధులు మాట్లాడుతూ.. ఆదర్శ కాలనీ ప్రధాన రహదారి గుండా ప్రతిరోజు శ్రీరామ కాలనీ, పద్మశాలి పురం, మధుబన్ కాలనీ, టీఎన్జీఎస్ కాలనీలకు చెందిన వేలాది మంది కార్మికులు, ఉద్యోగులు, వాహనదారులు రాకపోకలు సాగిస్తుంటారని తెలిపారు. అయితే, గత కొంతకాలంగా ఈ ప్రాంతంలో వీధి దీపాలు వెలగకపోవడంతో సాయంత్రం 7 గంటలు దాటితే చాలు కటిక చీకటి అలుముకుంటోందని ఆవేదన వ్యక్తం చేశారు. రాత్రి వేళల్లో షిఫ్టులు ముగించుకుని వచ్చే కార్మికులు, ముఖ్యంగా మహిళా కార్మికులు అంధకారం కారణంగా తీవ్ర భయాందోళనల మధ్య ప్రయాణించాల్సి వస్తోందని పేర్కొన్నారు. దీనికి తోడు రోడ్డంతా గుంతలమయంగా మారిందని, చీకట్లో గుంతలు కనిపించక నిత్యం ద్విచక్ర వాహనదారులు కిందపడి ప్రమాదాల బారిన పడుతున్నారని వారు ఆందోళన వ్యక్తం చేశారు.?ఈ తీవ్రమైన సమస్యలపై స్థానిక అధికారులకు ఇప్పటికే పలుమార్లు రాతపూర్వకంగా ఫిర్యాదులు చేసినప్పటికీ, అధికారుల నుంచి ఎలాంటి స్పందన లేకపోవడం విచారకరమన్నారు.?కావున, ఇప్పటికైనా సంబంధిత ఉన్నతాధికారులు ప్రత్యేక చొరవ తీసుకొని, యుద్ధప్రాతిపదికన ఆదర్శ కాలనీలో వీధి దీపాలను పునరుద్ధరించాలని, అలాగే పాడైపోయిన రోడ్డుకు తక్షణమే మరమ్మతులు చేపట్టి ప్రయాణికుల ప్రాణాలకు రక్షణ కల్పించాలని పత్రికా ప్రకటన ద్వారా కోరుతున్నారు.

## ఓట్లు గల్లంతు కాకుండా అప్రమత్తంగా ఉండాలి

**బిఆర్ఎస్ నాయకులు - రాజేష్**

సికింద్రాబాద్, జూలై 09(వార్త వేదిక సూర్య)



ఓట్లు గల్లంతు కాకుండా అప్రమత్తంగా ఉండాలని బౌద్ధనగర్ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు రాజేష్ ఒక ప్రకటనలో తెలిపారు. గురువారం మాజీ డిప్యూటీ స్పీకర్ సికింద్రాబాద్ శాసనసభ్యులు తీగుళ్ళ పద్మారావు గౌడ్ ఆదేశాల మేరకు డివిజన్ పరిధిలోని బిఎల్ఓ వాణి తో కలిసి ఇంటి ఇంటికి తిరుగుతూ ఎస్ఐఆర్ కార్యక్రమం పై ప్రజలకు అవగాహన కల్పిస్తు ఎన్యూమరేషన్ పాత్రలను అందచేశారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ నాయకులు రాజేష్ మాట్లాడుతూ.. ఓటర్ జాబితా సవరణ, కొత్త ఓటర్ల నమోదు ప్రక్రియ గురించి వివరించారు. ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని, ఎటువంటి సందేహాలున్నా బిఎల్ఓను సంప్రదించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బాబా, సాయి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
శుక్రవారం
10, జులై 2026
సంపుటి : 2 సంచిక : 51
Follow:

# శ్రీకృష్ణ చాముండేశ్వరి మహర్షి జన్మదిన వేడుకలు

**హిందూ ధర్మ పరిరక్షణకు ప్రతి ఒక్కరు తన వంతు సేవలు అందించాలి**

**ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా ఎవరు చెడు మార్గంలో వెళ్లకుండా ఉంటారు**

**పీఏసీ చైర్మన్ శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ**



కూకట్ పల్లి, జూలై 09 (వార్త వేదిక సూర్య) :
వేంకటేశ్వర నగర్ డివిజన్ పరిధిలోని పాపిరెడ్డి నగర్ కాలనీ లో జరిగిన ప్రముఖ ఆధ్యాత్మికవేత్త శ్రీ చాముండేశ్వరీ అనుగ్రహ పీఠాధిపతులు శ్రీకృష్ణ చాముండేశ్వర మహర్షి జన్మదిన వేడుకల లో ముఖ్యఅతిథిగా పి ఎస్ సి చైర్మన్ అరికెపూడి గాంధీ స్థానిక నాయకులతో పాల్గొని 200 మంది మహిళ సోదరీమణులకు చీరలను, దుప్పట్లను పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా పి ఎస్ సి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ ప్రముఖ ఆధ్యాత్మికవేత్త శ్రీ చాముండేశ్వరీ అనుగ్రహ పీఠాధిపతులు శ్రీకృష్ణ చాముండేశ్వర మహర్షి కి జన్మదినం శుభాకాంక్షలు తెలియచేస్తున్నాను అని, ఆయన జన్మదినం పురస్కరించుకొని పలు రాష్ట్రాలలో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. హిందూ ధర్మ పరిరక్షణకు ప్రతి ఒక్కరు తన వంతు సేవలు అందించాలని, ఆ యొక్క సేవలో ప్రతిఫలం వచ్చే తరానికి ఎంతగానో ఉపయోగపడుతుందని తెలియచేశారు. ప్రస్తుత సమాజంలో సేవా కార్యక్రమాలకు ఎన్నో ధార్మిక సంఘాలు సహకారం అంది స్తున్నారు. అటువంటి ధార్మిక కార్యక్రమాలను ఎన్నో సంవత్సరాలుగా ప్రముఖ ఆధ్యాత్మిక గురువు శ్రీశ్రీశ్రీ శ్రీకృష్ణ చాముండేశ్వరి మహర్షి సేవలందిస్తున్నారని వారి సేవలను భావితరాలను దృష్టిలో ఉంచుకుని వారి మార్గంలో యువత సేవా కార్యక్రమాలతో ముందుకు సాగాలని అయన పిలుపునిచ్చారు. బాలానగర్ లో జరిగిన ఒక కార్యక్రమంలో సివి రామన్ అకాడమీ వ్యవస్థాపక అధ్యక్షులు మహేంద్రవాడ వెంకటేశ్వర అధ్యక్షత వహించి ఆయన మాట్లాడుతూ ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా ప్రతి ఒక్కరు చెడు మార్గాలకు పయనించకుండా మంచి మార్గాల్లో నడుస్తారని అందువల్ల ఆధ్యాత్మిక కార్యక్రమాల్లోనూ, సేవా కార్యక్రమాల్లోనూ పాల్గొనేవారు ఎప్పటికీ చెడు మార్గాల్లో ఉండరని అన్నారు. ఈ సందర్భంగా పేద ప్రజలకు సుమారు 200 మందికి పైగా దుప్పట్లు, చీరలు పంపిణీ చేశారు. కోట రాజేశ్వరి, భానుమతి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో నాయకులు నాయినేని చంద్రకాంత్ రావు, రాజ్యశ్రీ, పాపిరెడ్డి నగర్ బస్తి అధ్యక్షుడు ఊట్ల చంద్రారెడ్డి, నాయకులు పోతుల రాజేందర్, చెర్ల సత్యనారాయణ రెడ్డి, కోశాధికారి నర్సింహులు, తాటి కిరణ్, వనం ఆంజనేయులు, మాదాసు అనంత రాములు, సత్యనారాయణ, శ్రీకాంత్, లక్ష్మీ, అరుణ, సులోచన, మనమ్మ తదితరులు పాల్గొన్నారు.






## జైనల్లిపూర్‌లో ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే

మహబూబ్ నగర్ జులై 9 ( వార్తా వేదిక సూర్య ) :
మహబూబ్ నగర్ జిల్లాలోని ఒకటవ డివిజన్ లో జైనల్లిపూర్ లో నిర్వహించిన ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల ఆత్మగౌరవాన్ని పెంపొందించే దిశగా ఇందిరమ్మ ఇండ్లు కీలక పాత్ర పోషిస్తున్నాయని అన్నారు గత బీఆర్ఎస్ ప్రభుత్వం పేదల మనోభావాలతో చెలగాటం ఆడిందని ఆరోపించారు. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం పేదల సంక్షేమాన్ని ప్రథమ ప్రాధాన్యంగా తీసుకుని, ఇందిరమ్మ ఇండ్ల ద్వారా వారికి సొంత ఇంటి కల సాకారం చేస్తోందని పేర్కొన్నారు. ఈ పథకం ద్వారా వేలాది మంది పేద కుటుంబాలు లబ్ధి పొందుతున్నాయని తెలిపారు. ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలు పేదల జీవన ప్రమాణాలను మెరుగుపరుస్తున్నాయని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, కార్పొరేటర్ దేప్లీ మేఘ్యానాయక్, నాయకులు నర్సింహులు, పి.రాజు, తదితరులు పాల్గొన్నారు.




## నూతన బ్యాంకు ప్రారంభం

వార్తా వేదిక సూర్య దినపత్రిక - ( వనపర్తి )
వీపనగండ్ల మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన తెలంగాణ గ్రామీణ బ్యాంక్ (టీజీబీ) శాఖను గ్రామ సర్పంచ్ మీసాల పార్వతమ్మ రిబ్బన్ కత్తిరించి గురువారం ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ రీజనల్ మేనేజర్ సంగీతతో కలిసి ఆమె పాల్గొన్నారు. సర్పంచ్ మాట్లాడుతూ.. స్థానిక ప్రజలకు సులభంగా, వేగంగా బ్యాంకింగ్ సేవలు అందుబాటులోకి రావడం ఎంతో ఆనందకరమన్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు ఉన్నారు.

## కొప్పునూరులో సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

వార్తా వేదిక సూర్య దినపత్రిక - ( వనపర్తి )



చిన్నంబావి మండలం కొప్పునూరులో సీఎంఆర్ఎఫ్ చెక్కులను సర్పంచ్ బిచ్చన్న, ఉపసర్పంచ్ సుదర్శన్ రెడ్డి పంపిణీ చేశారు. మంత్రి జూపల్లి కృష్ణారావు సహకారంతో, కాంగ్రెస్ నాయకులు బీచుపల్లి యాదవ్ చొరవతో నలుగురు లబ్ధిదారులకు రూ.2,62,500 మంజూరయ్యాయి. స్వాములుకు రూ.1 లక్ష, రవికి రూ. 1 లక్ష, విజయమ్మకు రూ.47,500, మాధవికి రూ.15వేల చెక్కులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.ల

## శివాజీ విగ్రహం.. అనుకోకుండా

వార్తా వేదిక సూర్య దినపత్రిక - ( వనపర్తి )





జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ కేడీఆర్ పాలిటెక్నిక్ కళాశాల ఎదుట ఉన్న ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహం కుడిచేతిలో ఖడ్గాన్ని మద్యం మత్తులో, మానసిక అస్వస్థతతో బాధపడుతున్న వ్యక్తి అనుకోకుండా ధ్వంసం చేశాడని పోలీసులు పేర్కొన్నారు. ఈ ఘటనకు ఎలాంటి రాజకీయ పార్టీ, మత సంస్థ లేదా ఇతర సంఘాలతో సంబంధం లేదని, అసత్య ప్రచారాలను నమ్మొద్దన్నారు. సామాజిక శాంతి, సామరస్యాన్ని కాపాడడంలో పోలీసులకు సహకరించాలని ప్రజలను కోరారు.

## పోలీస్ సిబ్బందికి ప్రశంసా పత్రాలు

వార్తా వేదిక సూర్య దినపత్రిక - ( వనపర్తి )



పోలీస్ డ్యూటీ మీట్లు సిబ్బందిలో వృత్తి నైపుణ్యాలను పెంపొందించే వేదికలని వనపర్తి జిల్లా ఎస్పీ సునీతరెడ్డి అన్నారు. డ్యూటీ మీట్లలో ప్రతిభ కనబరిచిన జిల్లా పోలీసు అధికారులు, సిబ్బంది 11 పతకాలు (5 బంగారు, 5 రజత, 1 కాంస్య) సాధించారు. ఈ సందర్భంగా గురువారం జిల్లా పోలీస్ కార్యాలయంలో వారికి ప్రశంసా పత్రాలు అందజేసి ఎస్పీ అభినందించారు.

## బీరప్ప ఆలయ నిర్మాణానికి రూ.50 వేల విరాళం అందజేసిన .. ఉప సర్పంచ్ బైండ్ల రాములు

మహబూబ్ నగర్ జులై 9 ( వార్తా వేదిక సూర్య ) :
నవాబుపేట మండల పరిధిలోని కూచూరు గ్రామంలో కురువ కులస్తుల ఆరాధ్య దైవమైన బీరప్ప స్వామి ఆలయ నిర్మాణానికి గురువారం గ్రామ ఉప సర్పంచ్ బైండ్ల రాములు రూ.50,000ల భారీ విరాళాన్ని అందజేసి తన భక్తి, సేవాభావాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన కురుమ కుల పెద్దలు, యువకులు, భక్తులు ఆయనను ఘనంగా సన్మానించి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కూచూరు గ్రామంలో కురుమ కులస్తులు అధిక సంఖ్యలో నివసిస్తూ తరతరాలుగా బీరప్ప స్వామిని తమ ఆరాధ్య దైవంగా కొలుస్తున్నారు. బీరప్ప స్వామి గ్రామ ప్రజలకు రక్షకుడిగా, పశు సంపదను కాపాడువాడిగా, కుటుంబాలకు సుఖశాంతులు ప్రసాదించే దైవంగా ఈ ప్రాంత ప్రజలు విశ్వసిస్తారు. ఈ విశ్వాసంతో భక్తులు ఆలయ నిర్మాణాన్ని ప్రతిష్ఠాత్మకంగా చేపట్టి విరాళాల సేకరణ చేస్తున్నారు. ఈ సందర్భంగా ఉప సర్పంచ్ బైండ్ల రాములు మాట్లాడుతూ, గ్రామ ప్రజల ఆధ్యాత్మిక విశ్వాసాలకు ప్రతీకగా నిలిచే బీరప్ప ఆలయం నిర్మాణానికి తన వంతు సహకారం అందించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఆలయం పూర్తయితే గ్రామానికి ఆధ్యాత్మిక



వైభవంతో పాటు ప్రత్యేక శోభ చేకూరుతుందని, భవిష్యత్ తరాలకు ఇది ఒక గొప్ప వారసత్వంగా నిలుస్తుందని పేర్కొన్నారు. కురుమ కుర్వ సంఘం ప్రతినిధులు మాట్లాడుతూ, బైండ్ల రాములు అందించిన రూ.50 వేల విరాళం ఆలయ నిర్మాణానికి ఎంతో దోహదపడుతుందని, ఆయన సేవాభావాన్ని గ్రామ ప్రజలు ఎప్పటికీ గుర్తుంచుకుంటారని అన్నారు. ఆలయ నిర్మాణం పూర్తయిన అనంతరం బీరప్ప స్వామి మహా కుంభాభిషేకాన్ని వైభవంగా నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కూచూరు గ్రామానికి చెందిన కురుమ (కుర్వ)కుల పెద్దలు, యువకులు,భక్తులు పాల్గొన్నారు.

## విద్యార్థుల న్యాయమైన డిమాండ్ల సాధనకు బంద్ విజయవంతం చేయాలి

**విద్యారంగ సమస్యల పరిష్కారానికి విద్యాసంస్థల బంద్‌కు డీవైఎఫ్ఐ మేడ్చల్, మల్కాజిగిరి జిల్లా కమిటీ సంపూర్ణ మద్దతు : మేడ్చల్ జిల్లా సహాయ కార్యదర్శి చైతన్య**




కూకట్ పల్లి, జూలై 09 (వార్త వేదిక సూర్య) :
రాష్ట్రంలో విద్యారంగం తీవ్రమైన సంక్షోభాన్ని ఎదుర్కొంటున్న నేపథ్యంలో విద్యార్థుల న్యాయమైన సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ వామపక్ష విద్యార్థి సంఘాలు రేపు చేపట్టనున్న రాష్ట్రవ్యాప్త విద్యాసంస్థల బంద్‌కు భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డీవైఎఫ్ఐ) మేడ్చల్-- మల్కాజిగిరి జిల్లా కమిటీ సంపూర్ణ మద్దతు ప్రకటించింది. ఈ మేరకు జిల్లా సహాయ కార్యదర్శి చైతన్య విడుదల చేసిన పత్రికా ప్రకటనలో మాట్లాడుతూ, విద్యను రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కుగా కాకుండా లాభాల కోసం నడిచే వ్యాపారంగా మార్చడం వల్ల పేద, మధ్యతరగతి విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారిందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ కళాశాలలు, డిగ్రీ కళాశాలలు, విశ్వవిద్యాలయాల్లో వేలాది అధ్యాపక పోస్టులు ఖాళీగా ఉన్నప్పటికీ వాటిని భర్తీ చేయడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం ప్రదర్శిస్తోందని విమర్శించారు. అధ్యాపకుల కొరత కారణంగా విద్యార్థులు నాణ్యమైన విద్యకు దూరమవుతున్నారని అన్నారు. విద్యార్థుల హాస్టళ్లలో నాసిరకం భోజనం, తాగునీటి కొరత, పారిశుద్ధ్య సమస్యలు, భద్రతా లోపాలు, సరిపడా వసతి లేకపోవడం వంటి సమస్యలు నేటికీ కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు సకాలంలో విడుదల కాకపోవడంతో వేలాది మంది విద్యార్థులు చదువులు కొనసాగించలేని పరిస్థితులు ఏర్పడుతున్నాయని తెలిపారు. ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలు ఇష్టారాజ్యంగా ఫీజులు వసూలు చేస్తున్నప్పటికీ వాటిని నియంత్రించడంలో ప్రభుత్వం విఫలమైందని ఆయన అన్నారు. పేద కుటుంబాలకు ఉన్నత విద్య భారంగా మారిందని, విద్యార్థులు అప్పుల పాలవుతున్న పరిస్థితి ఆందోళనకరమని పేర్కొన్నారు.

నూతన విద్యా విధానం పేరుతో ప్రభుత్వ విద్యను బలహీనపరచే చర్యలను విరమించి, ప్రభుత్వ విద్యాసంస్థలను బలోపేతం చేయాలని, ఖాళీ అధ్యాపక పోస్టులను వెంటనే భర్తీ చేయాలని, ప్రతి విద్యార్థికి నాణ్యమైన ఉచిత విద్య, హాస్టల్ సౌకర్యాలు, స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను సకాలంలో అందించాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల భవిష్యత్తు, రాష్ట్ర విద్యా వ్యవస్థ పరిరక్షణ కోసం వామపక్ష విద్యార్థి సంఘాలు చేపట్టిన ఈ బంద్ ప్రజా ప్రయోజనాల కోసమేనని, అందువల్ల విద్యార్థులు, యువజనులు, తల్లిదండ్రులు, ప్రజాస్వామ్యవాదులు, ప్రజాసంఘాలు బంద్‌ను విజయవంతం చేసి తమ సంఘీభావాన్ని తెలియజేయాలని జిల్లా సహాయ కార్యదర్శి చైతన్య పిలుపునిచ్చారు. విద్య అనేది కొందరికి అమ్ముకునే వస్తువు కాదు... ప్రతి విద్యార్థికి అందాల్సిన రాజ్యాంగ హక్కు. ఆ హక్కు పరిరక్షణ కోసమే ఈ ఉద్యమమని ఆయన పేర్కొన్నారు.

## శ్రీ వెంకటేశ్వర స్వామివారి 14వ వార్షిక బ్రహ్మోత్సవం

**శ్రీ వెంకటేశ్వర స్వామివారి ఆశీస్సులతో రాష్ట్ర ప్రజలందరూ సుఖశాంతులతో ఉండాలి**

**తెలంగాణ రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ చైర్మన్ బండి రమేష్**



కూకట్ పల్లి, జూలై 09 (వార్త వేదిక సూర్య) :
కలియుగ ప్రత్యక్ష దైవమైన శ్రీ వెంకటేశ్వర స్వామివారి అనుగ్రహం ప్రజలందరిపైన ఉండాలని టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్, కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, తెలంగాణ రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ చైర్మన్ బండి రమేష్ ఆకాంక్షించారు. నియోజకవర్గ పరిధిలోని గాయత్రినగర్ డివిజన్ పరిధిలోని వివేకానందనగర్‌లో శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవస్థాన ప్రాంగణంలో కొలువైన శ్రీశ్రీ భూ సమేత శ్రీ వెంకటేశ్వర స్వామివారి 14వ వార్షిక బ్రహ్మోత్సవం సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ పులిగోళ్ల శ్రీనివాస్ యాదవ్, ఆలయ పాలకవర్గ సభ్యుల ఆహ్వానం మేరకు ముఖ్య అతిథిగా పాల్గొని స్థానిక నాయకులతో కలిసి టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్, కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, తెలంగాణ రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ చైర్మన్ బండి రమేష్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు బండి రమేష్ ని శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో గొట్టుముక్కల వెంకటేశ్వరరావు, వేముల సత్యం, మస్తాన్ రెడ్డి, శ్రీనివాస యాదవ్, ఆలయ కమిటీ సభ్యులు, కాలనీ వాసులు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## అంత్యక్రియలకు ఆర్థిక సాయం అందజేత

రాజాపూర్, (వార్తా వేదిక సూర్య)



రాజాపూర్ మండల పరిధిలోని చెన్నవేల్లి గ్రామనికి చెందిన ఎరుకలి కిష్టమ్మ(65) అనారోగ్యంతో మరణించారు. మృతికి సంతాపం తెలిపిన బిఆర్ఎస్ పార్టీ యువనేత చించోడ్ అభిమన్యు రెడ్డి అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం కుటుంబ సభ్యులకు 5000/- రూపాయలు ఆర్థిక సహాయన్ని యువసేన సభ్యుల ద్వారా అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పిట్టల రాములు, బిఆర్ఎస్ పార్టీ రాజాపూర్ మండల్ సోషల్ మీడియా కన్వీనర్ ఉపాధ్యక్షులు అచ్చుత్ రెడ్డి, మల్లేష్, ఎర్ర కృష్ణ, సిద్దాపురం మైబు, పిట్టల బాలు, రాములు, శ్రీశైలం, రవి, ఎరుకలి వెంకటయ్య, భరత్, లక్ష్మయ్య, గ్రామస్తులు మరియు బిఆర్ఎస్ పార్టీ నాయకులు, యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## తిరుమల డిజిటల్ ఫ్లెక్సీ ప్రింటింగ్ ను ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే

మహబూబ్ నగర్ జులై 9 ( వార్తా వేదిక సూర్య ) :



జడ్చర్ల కేంద్రంలోని ఇందిరనగర్ సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన తిరుమల డిజిటల్ ఫ్లెక్సీ అండ్ ప్రింటింగ్ వ్యాపార సముదాయాన్ని ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించిన జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్ పూజా కార్యక్రమం నిర్వహించి తిరుమల డిజిటల్ యాజమాన్యం అయినా విష్ణువర్ధన్ చారి మరియు వినయ్ గౌడ్ శుభాకాంక్షలు తెలియజేస్తూ డిజిటల్ అండ్ ప్రింటింగ్ వ్యాపారం మంచిగా జరగాలని అలాగే ప్రింటింగ్ క్వాలిటీతో కస్టమర్లకు సరైన సమయంలో అందజేయాలని అన్నారు. అనంతరం యాజమాన్యం మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్ కి శాలువాతో సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బి.పర్వవేది చారీ,లింగంపేట్ శేఖర్ శ్రీను,బాలస్వామి సహదేవ్ ,మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## బాలానగర్ డివిజన్‌లో ఉచిత కుట్టు మెషిన్ శిక్షణను మహిళలు సద్వినియోగం చేసుకోవాలి

**శిక్షణ కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించిన మాజీ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి**

బాలానగర్, జూలై 09 (వార్త వేదిక సూర్య) :



మహిళలు ఆర్థిక రంగంలో ఎదగాలంటే స్వయం ఉపాధిని ఎంచుకోవాలని బాలానగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి అన్నారు. బాలానగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి విజ్ఞప్తి మేరకు, కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు తమ సొంత నిధులతో ఆడపడుచుల స్వయం ఉపాధి కోసం రాజు కాలనీలోని గాంధీబొమ్మ కమ్యూనిటీ హాల్‌లో ఉచిత కుట్టు మెషిన్ శిక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా గురువారం బాలానగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి శిక్షణ కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించి, అక్కడ కొనసాగుతున్న శిక్షణ కార్యక్రమాన్ని పరిశీలించారు. శిక్షణ పొందుతున్న మహిళలతో మాట్లాడి వారికి అందుతున్న శిక్షణ వివరాలను తెలుసుకుని, నిర్వాహకులకు అవసరమైన సూచనలు చేశారు.

ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి మాట్లాడుతూ, ఈ శిక్షణను పూర్తిచేసిన ప్రతి మహిళకు సర్టిఫికెట్‌తో పాటు ఉచితంగా కుట్టు మెషిన్ అందజేయడం జరుగుతుందని, అలాగే వారికి స్వయం ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కూడా ప్రత్యేకంగా కృషి చేయనున్నట్లు తెలిపారు. మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని శిక్షణను పూర్తిగా నేర్చుకొని, ఆర్థికంగా స్వావలంబన సాధించాలని ఆయన పిలుపునిచ్చారు. మహిళల సాధికారత, ఉపాధి కల్పనే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు.






## శోభన కాలనీ ఆటో స్టాండ్ వద్ద కూలిన చెట్టును తొలగించిన డిఆర్ఎఫ్ టీం

### మాజీ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ చొరవతో తక్షణ చర్యలు

బాలానగర్, జూలై 09 (వార్త వేదిక సూర్య) :

కూకట్ పల్లి నియోజకవర్గం, ఫతేనగర్ డివిజన్ శోభన కాలనీలోని ఆటో స్టాండ్ వద్ద పెద్ద చెట్టు కుంగిపోయి రోడ్డుపై అడ్డంగా పడి వాహనాల రాకపోకలకు అంతరాయం కలిగింది. ఈ విషయాన్ని స్థానిక ఆటో యూనియన్ నాయకులు ఫతేనగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ దృష్టికి తీసుకురాగా, ఆయన వెంటనే డిఆర్ఎఫ్ టీంకు ఫిర్యాదు చేసి స్పందించాలని కోరారు. మాజీ కార్పొరేటర్ చొరవతో డిఆర్ఎఫ్ టీం వెంటనే సంఘటన స్థలానికి చేరుకుని చెట్టు కొమ్మలను తొలగించడంతో ట్రాఫిక్ యధావిధిగా పునరుద్ధరించబడింది. ఈ సహాయానికి గాను స్థానిక ఆటో స్టాండ్ నాయకులు, స్థానికులు మాజీ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ కి కృతజ్ఞతలు తెలియజేసి హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సలావుద్దీన్, రాజు, నరేష్ పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇల్లుతో పేద ఇంటి కల

మహబూబ్ నగర్ జులై 9 ( వార్తా వేదిక సూర్య ) :



మహబూబ్ నగర్ నియోజకవర్గంలోని తువ్వగడ్డ తాండాలో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి ప్రారంభించి,లబ్దిదారులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇండ్లు అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎమ్మెల్యే అన్నారు పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని,ప్రతి కుటుంబానికి సొంత ఇల్లు కల కలగానే కాకుండా వాస్తవం కావాలని ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా పేదల జీవన స్థాయి మెరుగుపడుతుందని, అర్హులందరికీ పారదర్శకంగా ఇండ్లు కేటాయిస్తామని స్పష్టం చేశారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజల జీవితాల్లో మార్పు తీసుకువస్తున్నాయని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, నాయకులు చంద్ర నాయక్, మంగ్యా నాయక్, రాము నాయక్ పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసిన రెండవ పట్టణ ఎస్ఐ ఆచారి

మహబూబ్ నగర్ జులై 9 ( వార్తా వేదిక సూర్య ) :



మహబూబ్ నగర్ జిల్లాలో రెండవ పట్టణ పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్‌గా గురువారం పదవీ బాధ్యతలు స్వీకరించిన ఆచారి, మహబూబ్ నగర్ ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డిని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎస్ఐ ఆచారి ఎమ్మెల్యేకు పుష్పగుచ్ఛం అందజేశారు. ఎమ్మెల్యే ఆయనకు శుభాకాంక్షలు తెలుపుతూ, నగరంలో శాంతి భద్రతలు మెరుగుపర్చడంలో సమర్థవంతంగా పని చేయాలని సూచించారు.

## దేవరకొండ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో డిజిటల్ భద్రతపై అవగాహన సదస్సు

దేవరకొండ జూలై 9 ( వార్త వేదిక సూర్య )

దేవరకొండ ప్రభుత్వ జూనియర్ కళాశాల లో ధన్ ఫౌండేషన్ సీ యఫ్ ల్ కోఆర్డినేటర్ రాపర్తి వినయ్ కుమార్ ఆధ్వర్యంలో డిజిటల్ భద్రత మరియు ఆర్థిక అక్షరాస్యతపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించ బడింది. ఈ కార్యక్రమంలో డిజిటల్ అరెస్ట్ మోసాలు, ఆన్లైన్ మోసాలు, సైబర్ నేరాలు, డిజిటల్ బ్యాంకింగ్ సేవల సురక్షిత వినియోగం, యూ పి ఎల్ లావాదేవీలలో తీసుకోవాల్సిన జాగ్ర త్తలు వంటి అంశాలపై విద్యార్థులకు సమగ్ర అవగాహన కల్పించారు.

సైబర్ నేరగాళ్లు ఉపయోగించే వివిధ మోసపూరిత పద్ధతులను వివరించి, వ్యక్తిగత మరియు బ్యాంకింగ్ సమాచారాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ ఇతరులతో పంచుకోకూడదని సూచించారు. అనుమానాస్పద లింకులు, ఫోన్ కాల్స్ మరియు సందేశాల పట్ల అప్రమత్తంగా ఉండాలని తెలియజేశారు. విద్యార్థులు ఆసక్తిగా పాల్గొని తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు. ఈ కార్యక్రమం కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రమేష్, శ్రీదేవి, దేవరకొండ అసోసియేట్ లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు

# శాశ్వత మురుగునీటి సమస్య పరిష్కారం లక్ష్యం

### 600 కోట్ల అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనుల పైన సమీక్ష

### నాణ్యతలో రాజీ లేదు --

### పనుల్లో ఆలస్యం,నిర్లక్ష్యం అసలు సహించబోమని హెచ్చరిక

### మూడు ఆధునిక ఎస్టిపిఎస్ తో మురుగునీటి శుద్ధి ఢ పునర్వినియోగం

### ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి



మహబూబ్ నగర్ జులై 9 ( వార్తా వేదిక సూర్య ) :

మహబూబ్ నగర్ జిల్లాలో అభివృద్ధిని వేగవంతం చేయడంతో పాటు మౌలిక సదుపాయాలను సమగ్రంగా మెరుగుపరచడమే లక్ష్యంగా అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులపై ప్రభుత్వ విప్, మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగిన ఈ సమావేశంలో నగర మేయర్ గుమ్మాల మమత శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ మారేపల్లి సురేందర్ రెడ్డి, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ రామాంజులు రెడ్డి, ఇంజనీరింగ్ అధికారులు, కాంట్రాక్టర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నగర కార్పొరేషన్‌లో నూతనంగా విలీనమైన గ్రామాలు,కొత్తగా ఏర్పడిన కాలనీలను సమగ్రంగా సర్వే చేయాలని ఎమ్మెల్యే అధికారులకు ఆదేశించారు. నగర అభివృద్ధి ప్రణాళికలో భాగంగా మున్సిపల్ కార్పొరేషన్ పరిధి డిజైన్‌ను ఆయన పరిశీలించారు. అలాగే అమృత్ (ఏఎమ్ఆర్ యు టి పథకం కింద నగరంలో నిర్మాణంలో ఉన్న ఓవర్ హెడ్ ట్యాంకుల పనుల పురోగతిని సమీక్షించి,తాగునీటి సమస్యలకు శాశ్వత పరిష్కారం అందేలా వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. పెరుగుతున్న జనాభాను దృష్టిలో ఉంచుకుని ప్రణాళికాబద్ధంగా మౌలిక వసతులను అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందని ఆయన చెప్పారు. నగరాన్ని ఆధునిక మౌలిక సదుపాయాలతో అభివృద్ధి చేయడంలో భాగంగా అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ నిర్మాణ పనులను శరవేగంగా పూర్తి చేయాలని ఎమ్మెల్యే అధికారులను ఆదేశించారు. నగరంలో దీర్ఘకాలంగా కొనసాగుతున్న మురుగునీటి సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపడమే లక్ష్యంగా ఈ ప్రాజెక్ట్‌ను ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్నదని పేర్కొన్నారు 600 కోట్ల వ్యయంతో అమలు చేయనున్న ఈ అండర్ గ్రౌండ్ డ్రైనేజీ ప్రాజెక్ట్‌కు సంబంధించిన ప్రణాళిక, అమలు విధానం, పనుల దశలు, సమయపట్టికపై కూలంకషంగా చర్చించారు. ఈ ప్రాజెక్ట్ పూర్తయితే నగరంలోని మురుగునీటి సమస్య పూర్తిగా నివారించబడటంతో పాటు పరిశుభ్రతలో గణనీయమైన మార్పు సాధ్యమవుతుందని తెలిపారు. పనులను ఒకేసారి సమగ్ర ప్రణాళికతో ప్రారంభించాలని, ఎక్కడా నాణ్యతా లోపాలు చోటు చేసుకోకుండా అధికారులదే పూర్తి బాధ్యత అని ఎమ్మెల్యే గారు స్పష్టం చేశారు. కాలనీల్లో అనధికారికంగా గుంతలు తవ్వడం, పైపులు వేయడం వంటి చర్యలను కఠినంగా అడ్డుకోవాలని ఆదేశించారు. పనులు చేపట్టే సమయంలో ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ముందస్తు ప్రణాళికతో చర్యలు తీసుకోవాలని, ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా సమన్వయంతో పనులు నిర్వహించాలని సూచించారు. ఈ ప్రాజెక్ట్‌లో భాగంగా నగరంలో మూడు మురుగునీటి శుద్ధి కర్మాగారాలు స్వీజ్ ట్రీట్మెంట్ ప్లాంట్ ఎస్టిపిఎస్ ఏర్పాటు చేసి, ఇళ్ల నుంచి, పరిశ్రమల నుంచి వచ్చే మురుగునీటిని శుద్ధి చేసి పర్యావరణానికి హాని కలగకుండా పునర్వినియోగం చేసే విధంగా వ్యవస్థను అభివృద్ధి చేయాలని అధికారులను ఆదేశించారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ పూర్తయిన తర్వాత మహబూబ్ నగరం మరింత పరిశుభ్రంగా, ఆరోగ్యకరంగా, అందంగా మారుతుందని, ప్రజల జీవన ప్రమాణాలు గణనీయంగా మెరుగుపడతాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ ప్రాజెక్ట్ నగర రూపురేఖలను మార్చే కీలక మైలురాయిగా నిలవాలని ఆయన ఆకాంక్షించారు. పనుల నాణ్యతపై ఎటువంటి రాజీ ఉండకూడదని, నిర్దేశిత కాలవ్యవధిలో పనులు పూర్తి చేయాలని అధికారులకు కఠిన ఆదేశాలు జారీ చేశారు. పనుల్లో నిర్లక్ష్యం, ఆలత్వం వంటి వాటిని అసలు సహించబోమని హెచ్చరించారు. ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు అందించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఈ సందర్భంగా ఆయన పునరుద్ఘాటించారు. నగర అభివృద్ధి కోసం ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలకు ప్రజలు సహకరించాలని, పనుల సమయంలో సహనంతో వ్యవహరించాలని ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా నగరంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ ఏర్పాటు చేసే రూట్ మ్యాప్‌ను ఆయన పరిశీలించారు.

# స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ ప్రభుత్వాల భిక్షా కాదు విద్యార్థుల హక్కు

### ఎస్.ఎఫ్.ఐ జిల్లా కార్యదర్శి ఖమ్మంపాటి శంకర్




నల్లగొండ బ్యూరో, జులై 9 (వార్తా వేదిక సూర్య )

భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ మిర్యాలగూడ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల నుండి ఆర్డీఓ కార్యాలయం వరకు 1000 మంది విద్యార్థులతో భారీగా ర్యాలీ నిర్వహించి ఆర్డీఓ కార్యాలయం ముట్టడించారు. అనంతరం ఎస్ఎఫ్ఐ నల్గొండ జిల్లా కార్యదర్శి ఖమ్మంపాటి పాటి శంకర్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే విద్యారంగ సమస్యలు క్షణాల్లో పరిష్కరిస్తామని చెప్పి. అధికారంలోకి వచ్చిన తర్వాత ఎస్సీ, ఎస్టీ, బీసీ పేద మధ్యతరగతి విద్యార్థులను చదువులకు దూరం చేయడం కోసం కంకణం కట్టుకుందన్నారు. గత ఆరు సంవత్సరాలుగా రాష్ట్రంలో 10,500 కోట్ల స్కాలర్షిప్ పెండింగ్లో ఉంది. ఒకపక్క హైకోర్టు ప్రభుత్వం పై మొట్టి కాయలు వేస్తున్న ప్రభుత్వా నికి ఎలాంటి చలనం లేదని అన్నారు. స్వయంగా ముఖ్యమంత్రి వద్దనే ఉన్న విద్యాశాఖ పరిస్థితి ఇలా ఉంటే మిగతా శాఖల పరిస్థితి ఏమిటి అని అన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పేద మధ్యతరగతి విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందిస్తామని పేపర్లలలో ప్రకటనలు ఇచ్చారు తప్ప విద్యార్థుల కడుపు నింపలేదని అన్నారు. మిర్యాలగూడ పట్టణంలో ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సుమారు 200 మంది విద్యార్థులకు తరగతి గదులు, కూర్చోడానికి బెంచీలు, సరిపడా ఉపాధ్యాయులు లేక విద్యార్థులు చాలి చాలని వసతులతో విద్యను కొనసాగిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ పాలక ప్రభుత్వాల బిక్ష కాదని విద్యార్థుల హక్కు అని అన్నారు. రాష్ట్రంలో ప్రజాపాలన పేరుతో ప్రజల్లోకి వస్తున్న ముఖ్యమంత్రి పేద, మధ్యతరగతి విద్యార్థులకు స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయలేరా అని ప్రశ్నించారు. రాష్ట్రంలో మార్పు రావాలి కాంగ్రెస్ కావాలని చెప్పిన కాంగ్రెస్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేద మధ్యతరగతి విద్యార్థుల సదువుల పట్ల సవతి తల్లి ప్రేమ చూపిస్తున్నారని అన్నారు. తక్షణమే పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలని లేని పక్షంలో భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ నల్గొండ జిల్లా వ్యాప్తంగా విద్యార్థులు అందరిని కూడా కట్టి బలమైన సమరశీల పోరాటాలకు పిలుపునివ్వడం జరుగుతుందని హెచ్చరించారు. విద్యార్థులతో పెట్టుకున్న ప్రభుత్వాలు బతికి బట్ట కట్ట కట్టలేదన్న చరిత్రను కాంగ్రెస్ ప్రభుత్వం మర్చిపోదని అన్నారు.

ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మిర్యాలగూడ డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు మూడవత్ జగన్ నాయక్, కుర్ర సైదా నాయక్ దామరచర్ల మండల కార్యదర్శి వీరన్న నాయక్, వేములపల్లి మండల కార్యదర్శి పుట్ట సంపత్, గర్ల్స్ కమిటీ సభ్యులు రెమడాల లోహి, రెమడాల ఝాన్సీ,బన్ని,మణి,సూర్య, రమేష్, అక్బర్, మనోజ్, వరుణ్ , అంజి, శ్రీను,కల్పన రాధిక, కళ్యాణి స్పందన శీరీష తదితరులు పాల్గొన్నారు.

# సమగ్ర ఓటరు జాబితా సవరణ ప్రక్రియకు సహకరించాలి



### ఎస్సి రాష్ట్ర ఉపాధ్యక్షులు అంకూరి నర్సింహా

### ఎస్సి మోర్చా జిల్లా అధ్యక్షులు బాకీ నర్సింహా

దేవరకొండ జూలై 9 (వార్త వేదిక సూర్య):-

ఈరోజు దేవరకొండ పట్టణంలో చిత్రం ఉదయ్ ఎస్సీ మోర్చా నాయకులు గారి ఆధ్వర్యంలో ముఖ్య కార్యకర్తల సమావేశం టీటీడీ కళ్యాణమండపం లో జరిగింది. ఈరోజు దేవరకొండ పట్టణంలోని పోలింగ్ బూత్ బి యల్ ఎ 2 గుండాల అంజయ్య, చిత్రం ఉదేయ్ తో కలిసి ముత్యాలమ్మ బజారు సంతోషి మాత కాలనీ లో ఇంటింటికి తిరిగి ఓటర్ల సమగ్ర సవరణ సర్వేలో పాల్గొని ఓటర్లకు ఎన్యుమరేషన్ ఫారాలను అందజేసిన ఈ సందర్భంగా బిజెపి ఎస్సి మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు అంకూరి నర్సింహా ఎస్సి మోర్చా జిల్లా అధ్యక్షులు బాకి నర్సింహా మాట్లాడుతూ ప్రత్యేక ఓటర్ల సమగ్ర సవరణ అనే ప్రక్రియ దేశవ్యాప్తంగా జరుగుతుందని దీని ద్వారా ఓటరు జాబితా ప్రక్షాళన జరుగుతుందని అందులో ఉన్నటువంటి చనిపోయిన మరియు రెండు ఓట్లు ఉన్నటువంటి వాళ్ళవి తీసివేసి పూర్తి పారదర్శకంగా ఓటర్ల జాబితాను తయారు చేయడమే ఈ సర్ కార్యక్రమం యొక్క లక్ష్యమని తెలిపారు. ఓటర్లు ఎవరు కూడా గందరగోళానికి గురి కావద్దని అలాగే ఈ యొక్క ప్రక్రియలో ఓటర్ మహాశయులందరూ కూడా పూర్తిస్థాయిలో పాల్గొని మీ ఇంటి వద్దకు వచ్చినటువంటి బిఎల్ఓ కు సహకరించి వారు అడిగిన పత్రాలను అందించి మీ యొక్క ఓటుని పదిలం చేసుకోవాలి అని కోరారు. ఈ కార్యక్రమంలో చిన్నపాటి జానీ, ఎస్సీ మోర్చా నాయకులు, నాగిళ్ల సైదులు, ఎర్ర బిక్షపతి, నేరేడు గోమ్ము అధ్యక్షులు ఆంజనేయులు, రెడ్డి శంకర్, వెంకన్న, పొట్ట ప్రేమ్ పాల్గొన్నారు



## నూతన పట్టు వస్త్రాలంకరణ కార్యక్రమం

దేవరకొండ జూలై 9 (వార్త వేదిక సూర్య):-

చింతపల్లి మండల పరిధిలోని కుర్మెడ్ గ్రామానికి చెందిన కుర్మేటిజయమ్మ, నర్సింహ గారి కూతురు అనిత గారి నూతన పట్టు వస్త్రాలంకరణ కార్యక్రమం బాగ్యమ్మ పంక్షన్ హాల్ లో జరుగగా అట్టి కార్యక్రమానికి హాజరై చిన్నారి అనిత ని ఆశీర్వదించిన దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్రకుమార్ నాయక్, కేతావత్ భిల్యా నాయక్, కంకణాల వెంకట్ రెడ్డి ఈ కార్యక్రమంలో పలువురు స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు

## నూతన వధూవరులను ఆశీర్వదించిన దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్

దేవరకొండ జూలై 9 (వార్త వేదిక సూర్య):-



దేవరకొండ నియోజకవర్గం చింతపల్లి మండల పరిధిలోని తీదేడు గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు బొడ్డు వెంకటయ్య-అలివేలు గార్ల కుమారుడు సంతోష్- సుప్రియ గార్ల వివాహ వేడుకలో దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఆయన వెంట బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్ రెడ్డి,కేతావత్ బిల్య నాయక్ తదితరులు పాల్గొన్నారు

## రేణుకా ఎల్లమ్మ తల్లి ఆలయ ప్రతిష్ట

దేవరకొండ జూలై 9 (వార్త వేదిక సూర్య):-



గురువారం రోజున చింతపల్లి మండలంలోని పోలేపల్లి (రాంనగర్) గ్రామంలో శ్రీశ్రీశ్రీ రేణుకా ఎల్లమ్మ తల్లి వారి ఆలయ ప్రతిష్ట మరియు విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమంలో ముడిగ రమేష్ రజిత గార్ల ఆధ్వర్యంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన పిసిసి సభ్యులు పిఎసిఎస్ చైర్మన్ జాలే నరసింహారెడ్డిఈ సందర్భంగా నరసింహారెడ్డి మాట్లాడుతూ దేవరకొండ నియోజకవర్గ ప్రాంత ప్రజలపై ఆ రేణుకా ఎల్లమ్మ తల్లి వారి ఆశీస్సులు ఉండి సకాలంలో వర్షాలు కురిసి ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో పాడి పంటలతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజా ప్రతినిధులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## విద్యా ప్రమాణాల పెంపుపై చందంపేటలో ప్రధానోపాధ్యాయుల కీలక సమీక్ష

### జిల్లా కలెక్టర్, డీఈఓ, ఎస్సీఈఆర్టీ డైరెక్టర్ సూచనలపై 12 కీలక అంశాల సమీక్ష

### - ఎంఈఓ సీహెచ్ రామలింగయ్య అధ్యక్షతన సమావేశం

దేవరకొండ జూలై 9 (వార్త సూర్య వేదిక ):



ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాల పెంపు, విద్యార్థుల నమోదు, మౌలిక సదుపాయాల అభివృద్ధి, ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాల సమర్థ అమలు లక్ష్యంగా చందంపేట మండల వనరుల కేంద్రం (ఎంఆర్సీ)లో బుధవారం మండలంలోని ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయుల కీలక సమీక్ష సమావేశం నిర్వహించారు. మండల విద్యాశాఖాధికారి (ఎంఈఓ) సీహెచ్ రామలింగయ్య అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్, జిల్లా విద్యాశాఖాధికారి, ఎస్సీఈఆర్టీ డైరెక్టర్ ఇచ్చిన మార్గదర్శకాలు, సూచనలను ప్రధానోపాధ్యాయులకు వివరించారు.

సమావేశంలో విద్యార్థుల నమోదు (ఎన్‌రోల్మెంట్), ఎఫ్ఆర్ఎస్, డ్రాప్‌బాక్స్ విద్యార్థుల వివరాలు, పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్స్ పంపిణీ, మధ్యాహ్న భోజన పథకం అమలు, అపార్ (విద్యార్థుల శాశ్వత విద్యా గుర్తింపు నమోదు), ఆధార్ నమోదు, ఎఫ్ఎల్ఎన్, ఎల్ఐపీ, ఏఎక్స్ఎల్ కార్యక్రమాలు, పాఠశాలల్లో కొనసాగుతున్న సివిల్ వర్క్స్, ఉపాధ్యాయుల వర్క్ అడ్జస్ట్‌మెంట్, పీఎం శ్రీ నిధుల వినియోగం, లీవ్ అకౌంట్ రిజిస్టర్ల నిర్వహణ, భవిత కేంద్రాల పనితీరు తదితర 12 కీలక అంశాలపై సమగ్రంగా సమీక్ష నిర్వహించారు.

విద్యార్థుల హాజరు, నమోదు శాతాన్ని పెంచేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలను పారదర్శకంగా అమలు చేయడంతో పాటు ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్య అందేలా ప్రధానోపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఎంఈఓ సీహెచ్ రామలింగయ్య సూచించారు. ఈ సమావేశంలో చందంపేట మండలంలోని అన్ని ప్రభుత్వ ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొని తమ పాఠశాలల్లో అమలవుతున్న విద్యా కార్యక్రమాలు, విద్యార్థుల నమోదు, మౌలిక సదుపాయాలు, ప్రభుత్వ పథకాల అమలుపై వివరాలు సమర్పించారు. ప్రభుత్వం నిర్దేశించిన విద్యా లక్ష్యాలను విజయవంతంగా అమలు చేసి ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలను మరింత మెరుగుపరిచేందుకు సమిష్టిగా కృషి చేయాలని సమావేశంలో నిర్ణయించారు

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
శుక్రవారం
10, జులై 2026
సంపుటి : 2 సంచిక : 51
Follow:

# బీబీనగర్ ఎయిమ్స్ అభివృద్ధిపై కేంద్రం దృష్టి

### నడ్డా ఆధ్వర్యంలో ఉన్నతస్థాయి సమీక్ష.. పనులను పరిశీలించిన ఎంపీ చామల

### అంతర్జాతీయ స్థాయి వైద్య సేవలే లక్ష్యం.. మౌలిక సదుపాయాల వేగవంతానికి ఆదేశాలు




హైదరాబాద్ జూలై 9 ( వార్తా వేదిక సూర్య )

బీబీనగర్లోని అఖిల భారత వైద్య విజ్ఞాన సంస్థ (ఎయిమ్స్) బీబీనగర్ అభివృద్ధి పనులు, వైద్య సేవల విస్తరణ, నిర్మాణాల పురోగతిపై కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ, రసాయనాలు--ఎరువుల శాఖ మంత్రి జగత్ ప్రకాష్ నడ్డా అధ్యక్షతన గురువారం ఉన్నతస్థాయి సమీక్షా సమావేశం నిర్వహించి, కొనసాగుతున్న అభివృద్ధి పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. సమీక్షా సమావేశంలో భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి పాల్గొని స్థానిక అవసరాలు, మౌలిక సదుపాయాల అభివృద్ధి, వైద్య సేవల విస్తరణకు సంబంధించిన అంశాలను కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. అనంతరం ఇద్దరూ కలిసి ఆసుపత్రిలోని వివిధ విభాగాలు, అందుతున్న వైద్య సేవలు, నిర్మాణంలో ఉన్న భవనాలు, మౌలిక వసతులను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎంపీ చామల మాట్లాడుతూ, తెలంగాణ ప్రజలకు అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన వైద్య సేవలను త్వరితగతిన పూర్తిస్థాయిలో అందుబాటులోకి తీసుకురావడమే లక్ష్యమన్నారు. ఆసుపత్రిలో అత్యాధునిక వైద్య పరికరాల ఏర్పాటు, వైద్యులు, సిబ్బంది, విద్యార్థులకు అవసరమైన వసతుల కల్పనతో పాటు మిగిలిన నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను కోరారు. కేంద్ర ప్రభుత్వం, ప్రజాప్రతినిధుల సమన్వయంతో బీబీనగర్ ఎయిమ్స్ను దేశంలోనే ఆదర్శవంతమైన వైద్య సంస్థగా తీర్చిదిద్దుతామని ఆయన తెలిపారు. ఈ సమీక్షా సమావేశంలో కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి, రాజ్యసభ సభ్యుడు డాక్టర్ కె. లక్ష్మణ్, మాజీ కేంద్ర మంత్రి డి.కె. అరుణ, ఎయిమ్స్ డైరెక్టర్ డాక్టర్ అమిత్ అగర్వాల్, మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్తో పాటు ఎయిమ్స్ ఉన్నతాధికారులు, వైద్యులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.






## పీఆర్సీ ప్రకటించకపోతే ఉద్యమమే : పీఆర్టీయూ జిల్లా అధ్యక్షుడు

ఊట్కూర్ : రాష్ట్ర ప్రభుత్వం వెంటనే 51 శాతం ఫిట్మెంట్తో పీఆర్సీని ప్రకటించి, పెండింగ్లో ఉన్న డీఏలను ఒకేసారి విడుదల చేయాలని పీఆర్టీయూటీఎస్ నారాయణపేట జిల్లా అధ్యక్షుడు వై. జనార్దన్రెడ్డి ( ఝుఋతీసష్ట్రుఅ =వసఎ ) డిమాండ్ చేశారు. గురువారం పీఆర్టీయూటీఎస్ ఊట్కూర్ మండల శాఖ అధ్యక్షుడు గోవర్ధన్, ప్రధాన కార్యదర్శి కే. నరసింహారెడ్డి ఆధ్వర్యంలో మండల కేంద్రంతో పాటు పలు పాఠశాలల్లో 2026--27 విద్యా సంవత్సర సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఈ సందర్భంగా జనార్దన్రెడ్డి మాట్లాడుతూ.. ప్రభుత్వం ఉద్యోగ, ఉపాధ్యాయులకు ఆర్థిక ప్రయోజనాలు కల్పించకుండా కాలయాపన చేస్తోందని విమర్శించారు. ఎన్నికల హామీ మేరకు సీపీఎస్ను రద్దు చేయాలని, పీఆర్సీతో పాటు పెండింగ్ డీఏలను ప్రకటించాలని కోరారు. ప్రభుత్వం సమస్యలను వెంటనే పరిష్కరించకపోతే ఉద్యమాలకు సిద్ధం కావాలని ఉపాధ్యాయులకు పిలుపునిచ్చారు. హెల్త్ కార్డులపై అపోహలు అవసరం లేదని, ట్రస్ట్ ద్వారా నాణ్యమైన వైద్య సేవలు అందుతాయని తెలిపారు.

కార్యక్రమంలో మండల విద్యాధికారి మాధవి, జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కుసుమ, మండల గౌరవ అధ్యక్షుడు ఫజల్, జిల్లా నాయకులు భాస్కర్, వెంకటేష్ గౌడ్, ఆనంద్, సాయప్ప, మహేష్, రాములు, అబ్దుల్ సలాం, ఆంజనేయులు, గురునాథ్, పద్మావతి, నారాయణ, రామచంద్రరెడ్డి పాల్గొన్నారు.

## పోక్సో కేసు నిందితుడు బండి సాయి భగీరథ్కు బెయిల్

హైదరాబాద్, జూలై 9 ( వార్తా వేదిక సూర్య )



పోక్సో కేసు నిందితుడు బండి సాయి భగీరథ్కు హైకోర్టు బెయిల్ మంజూరు చేసింది. రెండు ష్యూరిటీలు, రూ.లక్ష పూచీకత్తుతో బండి సాయి భగీరథ్కు బెయిల్ మంజూరు చేసిన హైకోర్టు సాక్ష్యులను ప్రభావితం చేయొద్దని ఆదేశాలు జారీ చేసింది.

కాగా ఇటీవలే పోక్సో కేసు నిందితుడు బండి సాయి భగీరథ్ బెయిల్ పిటిషన్పై హైకోర్టులో వాదనలు ముగియగా.. హైకోర్టు తీర్పు రిజర్వ్ చేసిందని తెలిసిందే. బండి సాయి భగరీథ్కు బెయిల్ మంజూరు చేయొద్దని.. కేసు దర్యాప్తు దశలో ఉన్నప్పుడు బెయిల్ ఇవ్వొద్దని బాధితురాలి తరుపు లాయర్ వాదనలు వినిపించారు. నిందితుడు బండి భగీరథ్ తండ్రి కేంద్రమంత్రి కాబట్టి కేసుపై ప్రభావం చూపిస్తుందన్నారు. ఈ కేసులో ఇంకా సాక్షులను విచారణ చేయాల్సి ఉందని.. నిందితుడు బెయిల్పై వస్తే బయటకు వస్తే సాక్షులు స్టేట్మెంట్ ఇచ్చేందుకు నిరాకరించే అవకాశం ఉందని వాదనలు వినిపించారు. బండి భగీరథ్ జైల్లో ఉన్నప్పుడే కేసు ఇన్వెస్టిగేషన్ పారదర్శకంగా జరుగుతుందని కోర్టుకు నివేదించారు.

నిందితుడు బండి భగీరథ్కు బెయిల్ మంజూరు చేస్తే సాక్షులను ప్రభావితం చేసే అవకాశముందని పేట్ బషీరాబాద్ పోలీసులు కోర్టులో కౌంటర్ దాఖలు చేశారు. నిందితుడిపై బాలిక తల్లి ఫిర్యాదు మేరకు పోక్సో కేసు నమోదు చేశామని.. బాలిక వాంగ్మూలాన్ని నమోదు చేసిన తర్వాత ఆరోపణలు తీవ్రంగా ఉండటంతో అభియోగాలను సవరించామని కోర్టుకు తెలిపారు. 9 రోజుల హైడ్రామాకు తెరదించుతూ మే 16న పోక్సో కేసు నిందితుడు బండి సాయి భగీరథ్ను సైబరాబాద్ పోలీసులు అదుపులోకి తీసుకున్న విషయం తెలిసిందే. అనంతరం బండి సాయి భగీరథ్ను చర్లపల్లి జైలుకు తరలించగా.. పోలీస్ కస్టడీకి అనుమతి లభించింది.

## పేపర్ లీకేజీలపై విద్యార్థులు పోరాటానికి సిద్ధం కావాలి

### విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం ఆడితే సహించం: మంత్రి పొన్నం ప్రభాకర్

### ఎల్బీనగర్లో 'ఛాత్రోన్ కా గూంజ్' కార్యక్రమంలో విద్యార్థులతో ముఖాముఖి



హైదరాబాద్, జూలై 9 ( వార్తా వేదిక సూర్య )

పోటీ పరీక్షలకు కష్టపడి సిద్ధమవుతున్న విద్యార్థుల భవిష్యత్తుతో పేపర్ లీకేజీల రూపంలో చెలగాటం ఆడటం అత్యంత దురదృష్టకరమని రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. పేపర్ లీకేజీలకు బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ దేశ విద్యార్థులకు క్షమాపణ చెప్పి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఎల్బీనగర్లోని ఎస్వీఎల్ అరేనాలో యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిర్వహించిన "ఛాత్రోన్ కా గూంజ్" విద్యార్థుల ఇంటరాక్షన్ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. పోటీ పరీక్షలకు సిద్ధమై ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా పేపర్ లీక్ అయితే విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. దేశంలో విద్యా వ్యవస్థలో సమూల మార్పులు రావాల్సిన అవసరం ఉందని, నాణ్యమైన విద్యా విధానం కోసం రాహుల్ గాంధీ చేస్తున్న పోరాటంలో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. భవిష్యత్ భారత నిర్మాణం బలమైన విద్యా వ్యవస్థపైనే ఆధారపడి ఉంటుందని పేర్కొన్నారు. ప్రపంచాన్ని మార్చగల శక్తి విద్యార్థి లోకానికి ఉందని, తాను కూడా కళాశాల ఎన్నికల్లో విద్యార్థి నాయకుడిగా గెలిచి, ఎన్ఎస్యూఐ అధ్యక్షుడిగా, ఎంపీగా, మంత్రిగా ఎదిగానని గుర్తు చేశారు. సంకల్పం ఉంటే ఎంతటి శక్తినైనా మార్చగలమని విద్యార్థులకు ధైర్యం చెప్పారు. కేంద్రంలో నరేంద్ర మోదీ, అమిత్ షా నాయకత్వంలో జరుగుతున్న అవినీతి, పేపర్ లీకేజీలకు వ్యతిరేకంగా రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని కాపాడే ఉద్యమంలో యువత ముందుండాలని మంత్రి పిలుపునిచ్చారు. విద్యార్థుల భవిష్యత్తు కోసం జరుగుతున్న పోరాటంలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని ఆయన కోరారు

## మరో 7 పీఏసీఎస్లకు పర్సన్-ఇన్-చార్జ్ కమిటీలు

### యాదాద్రి జిల్లాలోని సంఘాలకు ప్రభుత్వ ఉత్తర్వులు.. వెంటనే బాధ్యతల స్వీకరణకు ఆదేశం



హైదరాబాద్, జూలై 9 ( వార్తా వేదిక సూర్య )

రాష్ట్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల (పీఏసీఎస్) పాలనను మరింత సమర్థవంతంగా నిర్వహించే దిశగా ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. ఇప్పటికే 27 పీఏసీఎస్లకు ప్రత్యామ్నాయ నాన్-అఫీషియల్ పర్సన్-ఇన్-చార్జ్ (పీఐసీ) కమిటీలను నియమించిన ప్రభుత్వం, తాజాగా మరో 7 సహకార సంఘాలకు కూడా ప్రత్యామ్నాయ పీఐసీ కమిటీలను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసినట్లు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు.

యాదాద్రి భువనగిరి జిల్లాలోని యాదగిరిగుట్ట, ఆత్మకూరు, రేణికుంట, ఆలేరు, బొమ్మలరామారం, తుర్కపల్లి, గుండాల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలకు ఈ కమిటీలను నియమించినట్లు మంత్రి వెల్లడించారు. తెలంగాణ సహకార సంఘాల చట్టం ప్రకారం ఈ కమిటీలు ఆరు నెలలపాటు లేదా ఆయా సంఘాలకు ఎన్నికలు జరిగే వరకు లేదా ప్రభుత్వం తదుపరి ఉత్తర్వులు జారీ చేసే వరకు అమల్లో ఉంటాయని పేర్కొన్నారు.

కొత్తగా నియమితులైన కమిటీలు వెంటనే బాధ్యతలు స్వీకరించి ఆయా సహకార సంఘాల పరిపాలనను పర్యవేక్షించాలని మంత్రి ఆదేశించారు. ఉత్తర్వుల అమలుకు అవసరమైన అన్ని తదుపరి చర్యలను వెంటనే చేపట్టాలని సహకార సంఘాల ప్రత్యేక కమిషనర్, రిజిస్ట్రార్కు సూచించారు. రాష్ట్రంలోని సహకార వ్యవస్థను బలోపేతం చేయడం, రైతులకు నిరంతర సేవలు అందేలా చూడడమే ఈ నిర్ణయం ప్రధాన ఉద్దేశమని మంత్రి తెలిపారు.

## బొగ్గుగని కార్మికుల 12వ వేజ్ బోర్డు ఒప్పందాన్ని సాధించాలి : టీబీజీకేఎస్ డిమాండ్



తాండూర్ : బొగ్గు గని కార్మికుల 12వ వేజ్ బోర్డు ఒప్పందాన్ని సాధించాలని టీబీజీకేఎస్ బెల్లంపల్లి ఏరియా వైస్ ప్రెసిడెంట్ మల్రాజు శ్రీనివాసరావు ( ూతీఅఅఋఝుం ఝుశీ ) డిమాండ్ చేశారు. తాండూర్ మండలంలోని బెల్లంపల్లి ఏరియా వర్క్ షాప్, ఏరియా స్టోర్స్ లో గురువారం పర్యటించి కార్మికులను ఉద్దేశించి మాట్లాడారు.

2026 జూన్ 31వ తేదీతో 11వ వేతన కాలపరిమితి ముగిసిందని, జులై 1వ తేదీ నుంచి 12వ వేతన ఒప్పంద కాలం ప్రారంభమైందని అన్నారు. అయినా నేటి వరకు జాతీయ సంఘాలు కనీస ఉమ్మడి డిమాండ్ల పత్రం కోల్ ఇండియా యాజమాన్యానికి ఇవ్వలేదని పేర్కొన్నారు. జేబీసీసీఐ కమిటీ వేయలేదని, దీనితో బొగ్గు గని కార్మికులకు అన్యాయం జరుగుతుంద న్నారు. సింగరేణిలో బొగ్గు గనుల టెండర్లో సైట్ విజిట్ విధానానికి తెరలేపి సింగరేణిలో ఎక్సెస్ టెండర్లు వేసి సింగరేణిని నిర్వీర్యం చేస్తున్నాకాని గుర్తింపు సంఘం ప్రేక్షక పాత్ర వహిస్తుందని ఆరోపించారు.

రాజకీయాలకు తావు లేకుండా అందరినీ కలుపుకొని సింగరేణిని కాపాడుకోవడంలో టీబీజీకేఎస్ ముందు ఉంటుందని వివరించారు. కేసీఆర్, కేటీఆర్ హయాంలో సాధించిన హక్కులు కరపత్రం రూపంలో ఉన్నాయని వాటిని చదవాలని కోరారు. కేంద్ర ప్రభుత్వ బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి నామినేటెడ్ పద్ధతిలో సింగరేణికి తాడిచర్ల బొగ్గు బ్లాక్-2 కేటాయించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.

సత్తుపల్లి త్రీ, కోయగూడెం త్రీ బొగ్గు బ్లాకులను ప్రైవేట్వారికి కేటాయించి నాలుగు సంవత్సరాలు గడుస్తున్నా వారు బొగ్గు ఉత్పత్తి చేయడం లేదని విమర్శించారు. వారి కేటాయింపులను రద్దుచేసి వాటిని కూడా సింగరేణికే నామినేటెడ్ పద్ధతిలో కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ మంగీలాల్, ఏరియా కార్యదర్శి మారిన వెంకటేష్,

వర్క్ షాప్, స్టోర్స్ ఫిట్ సెక్రెటరీలు గాజలేని శ్రీనివాస్, గణపతి, అసిస్టెంట్ సెక్రటరీ సురేష్, నాయకులు వెంకన్న, సూరం వెంకటేశ్వర్లు, లక్ష్మీనారాయణ, సంగి ప్రశాంత్, వెంకట్, కనకయ్య, వెంకటస్వామి, మహిళా కార్మికులు, కార్మికులు పాల్గొన్నారు.



## కడియంకు కొండా సురేఖ సవాల్

హైదరాబాద్ జూలై 9 ( వార్తా వేదిక సూర్య )

కడియం శ్రీహరిపై చర్యలు తీసుకోవాలని సీఎం రేవంత్ రెడ్డికి మంత్రి కొండా సురేఖ ఫిర్యాదు చేశారని తెలిసిందే. నా దేవాదాయ శాఖలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి జోక్యం సరికాదు. నాకు సమాచారం ఇవ్వకుండా అధికారులతో కడియం శ్రీహరి సమీక్ష జరిపారని మంత్రి కొండా సురేఖ సీఎం రేవంత్ రెడ్డికి రాసిన లేఖలో పేర్కొన్నారు.

దీనిపై కడియం స్పందిస్తూ.. కొండా సురేఖది అవగాహన లోపమని... అధికారులు నా దగ్గరికి వస్తే సమీక్ష అంటారు.. నేను అధికారుల దగ్గరికి వెళ్తే సమీక్ష అనరని స్పష్టం చేశారు. ఎమ్మెల్యే అధికారులతో మాట్లాడకూడదు అని చెప్పే మంత్రిని మొదటిసారి చూస్తున్నానన్నారు కడియం శ్రీహరి. కొంతమంది అభివృద్ధి గురించి పట్టించుకోకుండా వివాదాలతో వార్తల్లో ఉండాలని చూస్తున్నారని కడియం శ్రీహరి మండిపడ్డారు.

కాగా మంత్రి కొండా సురేఖ మరోసారి కడియంపై విరుచుకపడ్డారు. మంత్రి కొండా సురేఖ మీడియాతో మాట్లాడుతూ.. కడియం శ్రీహరి దమ్ముంటే మంత్రి పదవి తెచ్చుకోవాలి.. లేకపోతే రాజకీయాలకు రాజీనామా చేసి ఇంట్లో పడుకోవాలని మంత్రి కొండా సురేఖ ఘాటైన వ్యాఖ్యలు చేశారు. కడియం శ్రీహరి ఎమ్మెల్యే పదవిలో ఇమడలేకపోతే రాజకీయాలకు రాజీనామా చేయాలన్నారు.

కడియం శ్రీహరి వచ్చాకే కాంగ్రెస్ పార్టీలో వివాదాలు మొదలయ్యాయని..40 ఏళ్లు రాజకీయాల్లో ఉన్నాడు కాబట్టి కడియం సాధారణ ఎమ్మెల్యే పదవిలో ఉండలేకపోతున్నాడని మంత్రి కొండా సురేఖ అన్నారు. ఎమ్మెల్యే పదవిలో ఇమడలేకపోతే దమ్ముంటే మంత్రి పదవి తెచ్చుకోవాలి లేకపోతే రాజకీయాలకు రాజీనామా చేసి ఇంట్లో పడుకోండని కడియంకు హితవు పలికారు.

కడియం శ్రీహరికి అంత నిజాయితీ ఉంటే రాజీనామా చేసి మళ్లీ కాంగ్రెస్ పార్టీ తరపున గెలిచి చూపించాలని సవాల్ విసిరారు. టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ను కలిశాను. 14వ తేదీన మీనాక్షి నటరాజన్ను కూడా కలిసి ఫిర్యాదు చేస్తానని చెప్పారు.

## ఏక్నాథ్ షిండేతో శరద్ పవార్ భేటీ.. ఉద్ధవ్ టీమ్లో టెన్షన్



ముంబై: మహారాష్ట్ర డిప్యూటీ సీఎం ఏక్నాథ్ షిండేతో ఎన్సీపీ (ఎస్పీ) అధినేత శరద్ పవార్ సమావేశమయ్యారు. వారిద్దరూ కొంతసేపు ఏకాంతంగా చర్చించుకున్నారు. దీంతో ఉద్ధవ్ ఠాక్రే నేతృత్వంలోని శివసేన (యూబీటీ)తో కూడిన ప్రతిపక్ష ఎంవీఏ కూటమిలో ఇది కలకలం రేపింది. (రాష్ట్రుతీఘుస ఘ్రుఝుతీ'ం వీవవ్ రాష్ట్రఅఅసవ) మహారాష్ట్ర-కర్ణాటక సరిహద్దు వివాదంపై ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవిస్ అధ్యక్షతన బుధవారం కీలక సమావేశం జరిగింది. మహారాష్ట్ర అసెంబ్లీలో జరిగిన ఈ సమావేశంలో ఎన్సీపీ (ఎస్పీ) అధినేత శరద్ పవార్ పాల్గొన్నారు.

కాగా, ఈ కార్యక్రమం తర్వాత అసెంబ్లీలోని డిప్యూటీ సీఎం ఏక్నాథ్ షిండే కార్యాలయానికి శరద్ పవార్ వెళ్లారు. కేబినెట్ సమావేశంలో పాల్గొన్న షిండే ఈ విషయం తెలుసుకున్నారు. కేబినెట్ సమావేశాన్ని మధ్యలోనే ముగించుకుని తన కార్యాలయానికి వెళ్లారు. అక్కడ వేచి ఉన్న శరద్ పవార్కు పూలగుత్తితో స్వాగతం పలికారు. వారిద్దరూ సుమారు 15 నిమిషాలపాటు మాట్లాడుకున్నారు. కేవలం 'మర్యాదపూర్వక భేటీ' అని షిండే కార్యాలయం పేర్కొంది. అయితే షిండేతో శరద్ పవార్ భేటీ కావడం రాజకీయ ఊహాగానాలకు ఆజ్యం పోసింది. శరద్ పవార్ పార్టీలోని ఒక వర్గం ఎన్డీయే కూటమిలో చేరడానికి ఆసక్తి చూపుతోందన్న ఊహాగానాలకు మరింత బలం చేకూర్చింది.

మరోవైపు ఎన్సీపీ (ఎస్పీ)కి మిత్రపక్షమైన శివసేన (యూబీటీ) తీవ్రంగా విమర్శించింది. షిండే కార్యాలయానికి శరద్ పవార్ స్వయంగా వెళ్లడంపై ఆ పార్టీ నేత సంజయ్ రౌత్ మండిపడ్డారు. 'షిండేను ఆయన కార్యాలయంలోనే కలవాల్సిన అవసరం ఏముంది?' అని ప్రశ్నించారు. ఎన్సీపీ (ఎస్పీ) విశ్వసనీయతను ఈ చర్య దెబ్బతీస్తుందని పేర్కొన్నారు. శివసేనను చీల్చిన షిండేను 'ద్రోహి'గా సంజయ్ రౌత్ అభివర్ణించారు. ఆయనతో పవార్ జరిపిన భేటీ మిత్రపక్షాలన్నింటినీ బాధించిందని అన్నారు. ఎంవీఏ మిత్రపక్షాలన్నీ ఏక్నాథ్ షిండేకు దూరంగా ఉండాలని సూచించారు.

## గొట్టిపర్తిలో భార్యను చంపి భర్త ఆత్మహత్య

తుంగతుర్తి, జూలై 09 : సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండలం గొట్టిపర్తి గ్రామంలో గురువారం విషాద సంఘటన చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన మహిళ కోట కనకలక్ష్మీ (60) ని ఆమె భర్త సత్యనారాయణ దారుణంగా హత్య చేసి చంపాడు. అనంతరం తాను ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. భార్యాభర్తలు అల్లం, వెల్లిపాయ, పసుపు విక్రయిస్తూ జీవనం సాగిస్తున్నారని, వీరికి ఇద్దరు

కుమారులు, ఓ కుమార్తె ఉన్నారు. వీరి మృతిపై సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. పోస్టుమార్టం కోసం ఇరువురి మృతదేహాలను తుంగతుర్తి ఏరియా ఆస్పత్రికి తరలించారు. హత్య, ఆత్మహత్యకు సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# ఎమ్మెల్యే సామేల్ పై విమర్శలు చేస్తే సహించం

మండల కాంగ్రెస్ అధ్యక్షులు

బాలరాజు గౌడ్



**మోత్కూరు, జూలై 09 ( వార్త వేదిక సూర్య):** తుంగతుర్తి నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తున్న స్థానిక ఎమ్మెల్యే మందుల సామేల్ పై ప్రతిపక్షాలు విమర్శలు చేస్తే సహించేది లేదని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాచకొండ బాలరాజు గౌడ్ హెచ్చరించారు. గురువారం స్థానిక విశ్రాంతి భవనంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎమ్మెల్యేగా గెలిచిన రెండున్నర ఏళ్లలో మోత్కూరు ప్రధాన రహదారి అద్వానంగా ఉండేదని, స్థానిక పాత బస్టాండ్ నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు ( రెండు వరుసలు ) సీసీ రోడ్డు శాశ్వత నిర్మాణం చేపట్టారని తెలిపారు. స్థానిక సేక్రెట్ హార్ట్ హైస్కూల్ వెనుక భాగంలో నాలుగున్నర ఎకరాల ప్రభుత్వ భూమి కబ్జా చేయడానికి కొంతమంది ప్రయత్నిస్తున్న తరుణంలో ఆ భూమిని కాపాడడానికి ఎమ్మెల్యే సామేల్ హైకోర్టులో కేసు వేసి ప్రభుత్వ అనుకూలంగా తీర్పు వచ్చేలా కృషి చేశారన్నారు. మండలంలోని అన్ని గ్రామాలలో ఎన్.ఆర్.జి.ఐ. పథకాల రెండు కోట్లు ఖర్చు చేశారన్నారు. ప్రజా పాలన ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మండల పరిధిలో 548 మున్సిపల్ పరిధిలో 5016 నూతన కొత్త రేషన్ కార్డులు,, చిన్నారుల పేర్లు నమోదు చేసి అర్హులైన లందరికీ రేషన్ కార్డులు అందజేశామన్నారు. అదేవిధంగా మండలంలోని 10 గ్రామాలలో 167 ఇందిరమ్మ ఇండ్లు, మున్సిపల్ లో 166 ఇందిరమ్మ మండలంలో పైలెట్ ప్రాజెక్టు కింద పాటిమట్ల గ్రామానికి 46 ఇండ్లను ఎమ్మెల్యే మంజూరు చేశారని తెలిపారు. ఎమ్మెల్యే స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుకున్నారని, ఈ ప్రాంత బిడ్డగా నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తున్నారని , అందులో భాగంగా త్వరలో మోత్కూరుకు కోర్టు, ప్రభుత్వ డిగ్రీ కళాశాల, మంజూరు కానున్నాయని మోత్కూరు బిక్కేరు బ్రిడ్జి వెడల్పుకు నిధులు కేటాయించనున్నట్లు చెప్పారు. 1.50 లక్షల బృందావన్ కాల్వకు నిధులు కేటాయించారని, త్వరలో ప్రారంభం కానున్నాయని పేర్కొన్నారు .ఈ ఖరీఫ్ పంట రైతుల శ్రేయస్సు కొరకు రైతు భరోసా నిధులు క్రింద 900 కోట్లు ప్రభుత్వం విడుదల చేసిందన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలో ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నాయని తెలిపారు. గత ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ రెండుసార్లు ఎమ్మెల్యే ఎన్నికైనప్పటికీ ఈ నియోజకవర్గాన్ని ఏం మాత్రం పట్టించుకోలేదన్నారు. అభివృద్ధి దిశగా నిరంతరం కృషి చేస్తున్న సామేల్ పై విమర్శలు మానుకొని అభివృద్ధి దిశగా చేసే పనులపై ప్రతిపక్షాలుసలహాలు,సూచనలు ఇవ్వాలని కోరారు.రాష్ట్ర షెడ్యూల్ కులాల కమిటీ లో.సభ్యులుగా ఎమ్మెల్యే సామేల్ ను నియమించిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, రాష్ట్ర మంత్రివర్గానికి బాలరాజు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్ పర్సన్ గద్దం స్వప్న సోమనర్సయ్య, పిఎసిఎస్ చైర్మెన్ పేలపూడి వెంకటేశ్వర్లు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ పన్నాల శ్రీనివాస్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు గుర్రం లక్ష్మీ నర్సింహ్మా రెడ్డి, యూత్ కాంగ్రెస్ జిల్లా మాజీ కార్యదర్శి మందుల సురేష్, మహిళా కాంగ్రెస్ పట్టణ మండల అధ్యక్షురాలు అన్నెపు పద్మ, ముద్దం జయశ్రీ, మాజీ సర్పంచులు చేతరాశి అంజయ్య, చింతల విజయభాస్కర్ రెడ్డి, మండల నాయకులు ఎడ్ల భగవంత్ , పల్లపు సమ్మయ్య, అశోక్ రెడ్డి, పల్లె బిక్షం, సుంకిశాల అనిల్ గూండా రాములు, మెంట యాదగిరి తదితరులు పాల్గొన్నారు.




# హనుమకొండలో జరుగు మున్సిపల్ రాష్ట్ర సమావేశాన్ని జయప్రదం చేయండి

- సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు మాయ కృష్ణ



**యాదాద్రి భువనగిరి జూలై 9 వార్త వేదిక సూర్య :**రాష్ట్రవ్యాప్తంగా మున్సిపల్ కార్మికుల సమస్యలపై హనుమకొండలో జూలై 11న జరుగు సమావేశాన్ని జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు మాయ కృష్ణ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా మున్సిపాలిటీలోని సమస్యలను దఫలవారీగా నిరాహార దీక్షలు కలెక్టరేట్ ముందు ధర్నాలు ఎమ్మెల్యే కు వినతి పత్రాలు సంతకాల సేకరణలు అనేక రకాలుగా ఉద్యమానికి ఊపిరి పోస్తూ హనుమకొండలో జరుగు మున్సిపల్ రాష్ట్ర సమావేశాల్లో కార్మికుల సమస్యలపై కీలకమైన నిర్ణయాలు తీసుకుంటారని ఆ సమావేశానికి భువనగిరి మున్సిపాలిటీ నుండి కమిటీ అధ్యక్ష కార్యదర్శులు ముఖ్యమైన బాధ్యులు హాజరుకావాలని ఆయన అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు అవుట్ సోర్సింగ్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ కార్మికులకు పర్మెంటు చేస్తానని హామీని నిలబెట్టుకోవాలని లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా మున్సిపల్ కార్మికులచే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో సిఐటియు పట్టణ కన్వీనర్ గంధ మల్ల మాతయ్య, పూదరి రామచందర్, ఆడెపు వెంకటేష్, ఇటుకల దేవేందర్, కొమ్ము వరమ్మ, కార్మికులు పాల్గొన్నారు.

# టీయూడబ్ల్యూజే అధ్యక్షుడిగా రెండోసారి ఏకగ్రీవంగా ఎన్నికైన బండారు యాదగిరి



**సంగారెడ్డి ,(వార్తా వేదిక సూర్య) జులై 9** టియుడబ్ల్యూజే(ఐజేయు) సంగారెడ్డి జిల్లా శాఖ అధ్యక్షుడిగా బండారు యాదగిరి రెండోసారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు సంగారెడ్డిలోని టీఎన్జీవో భవన్ లో గురువారం జిల్లా మహాసభను నిర్వహించారు. రాష్ట్ర అధ్యక్షుడు విరాహత్ అలీ ప్రధాన కార్యదర్శి రామనారాయణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పైసల్ అహ్మద్ రాష్ట్ర కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు సలీం ఇతర ముఖ్య నేతలు ఈ మహాసభలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షుడిగా బండారు యాదగిరి ఏకగ్రీవంగా రెండోసారి ఎన్నికయ్యారు. ప్రధాన కార్యదర్శిగా రు మాండ్ల అనిల్, ఉపాధ్యక్షులుగా శ్రీనాథ్ మతీన్,ఆర్ సత్యనారాయణ రెడ్డి,కిషోర్ ,
కోశాధికారిగా అన్వర్,జాయింట్ సెక్రటరీలుగా ఉల్లిగడ్డల శివకుమార్ , శ్రీనివాసరెడ్డి ,డి సుమన్, వెంకటేష్ ,ఎంఏ రవూఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా విలాస్ విల్సన్ ,అంజయ్య ,ఉల్వల రాజు, రఫీఎన్నికయ్యారు. జిల్లా కార్యవర్గ సభ్యులుగా సంగమేశ్వర్ ,హాసిల్, శివన్న జైన్,సత్తార్ ఖాన్ ,హబీబ్ ఉద్దీన్ ,ఆర్ విజయ రాజు, బాలయ్య, శ్రీనివాస్ ,సత్యం, ఇర్ఫాన్, ప్రభాకర్ వెంకటేశం, మాజిద్ అలీ, మహబూబ్ ఘోరీ, ముజాహిద్, అబ్దుల్ హై లను ఎన్నుకున్నారు. జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా విభాగం అధ్యక్షునిగా ఆసిఫ్, ప్రధాన కార్యదర్శిగా బసవేశ్వర్, కోశాధికారిగా శ్రీధర్ జైన్, జాయింట్ సెక్రటరీగా భూపాల్ రెడ్డి ఎన్నికయ్యారు.చిన్న , మధ్య తరహా పత్రికల సంఘం అధ్యక్షుడిగా సిద్ధిక్ అహ్మద్, ప్రధాన కార్యదర్శిగా జవాన్ ఈశ్వర్, కోశాధికారిగా లక్ష్మణ్ , ఉపాధ్యక్షుడిగా నజీర్ ఎన్నికయ్యారు.

# తుమ్మలగూడెం చేనేత సహకార సంఘం కార్యవర్గం ప్రమాణ స్వీకారం



**రామన్నపేట (వార్తా వేదిక సూర్య) జులై 9 :** మండలంలోని తుమ్మలగూడెం గ్రామ చేనేత సహకార సంఘం కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నిక కావడంతో గురువారం సంఘం కార్యాలయంలో ప్రమాణస్వీకాత్సవ కార్యక్రమం నిర్వహించారు. సంఘం అధ్యక్షులు రవ్వ నరసింహ, ఉపాధ్యక్షులు సబ్బం రమేష్, కార్యదర్శి మిర్యాల నరేష్, డైరక్టర్స్ రవ్వ అశోక్ కుమార్, తౌటం పాండు, మిరియాల సత్తయ్య, సబ్బం నరేందర్, తౌటం పార్వతమ్మ, దొంత లావణ్య లు ప్రమాణస్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో చేనేత వృత్తిదారులు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు ప్లేట్లు పంపిణీ



**మోత్కూరు, జూలై 09 ( వార్త వేదిక సూర్య):** స్థానిక మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో 180 విద్యార్థినీ, విద్యార్థులకు రిటైర్డ్ లెక్చరర్,ఆ పాఠశాల శ్రేయోభిలాషి, పూర్వ విద్యార్థి వడ్డేపల్లి లక్ష్మీ నర్సయ్య గురువారం మధ్యాహ్నం భోజన ప్లేట్లను అందజేశారు.ఈ కార్యక్రమంలో ఎంఈఓ టి. సత్యనారాయణ, ప్రధానోపాధ్యాయులు శ్రీలత, మాజీ ప్రధానోపాధ్యాయులు రవీందర్ రెడ్డి,8వ వార్డు కౌన్సిలర్ పన్నాల శ్రీవిద్య శ్రీనివాస్ ఉపాధ్యాయులు శ్రీలత, రాములు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నో ఏళ్ల నిరీక్షణకు తెర..

## ప్రజా ప్రభుత్వంలో చిట్యాల--భువనగిరి రోడ్డ విస్తరణకు గ్రీన్ సిగ్నల్





**రామన్నపేట (వార్తా వేదిక సూర్య) జులై 9** రామన్నపేటఎన్నో సంవత్సరాలుగా ప్రజలు ఎదురుచూస్తున్న చిట్యాల--భువనగిరి రహదారి విస్తరణ పనులకు ప్రజా ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. చిట్యాల నుంచి భువనగిరి వరకు నిత్యం భారీగా వాహనాల రాకపోకలు సాగుతున్నప్పటికీ, ఇరుకైన సింగిల్ రోడ్డు కారణ ంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటూ, తరచూ ప్రమాదాలకు గురవుతు న్నారు. ప్రజల సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, లిప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం చొరవతో ఈ రహదారి విస్తరణకు ప్రభుత్వం పరిపాలనా అనుమతులు మంజూరు చేసింది. త్వరలో గౌరవ మంత్రివర్యుల చేతుల మీదుగా శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించనున్న నేపథ్యంలో, రోడ్డు నిర్మాణానికి సంబంధించిన శంకుస్థాపన స్థలాన్ని నేడు సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించి అవసరమైన సూచనలు చేశారు.అనంతరం రామన్నపేట మండల కేంద్రంలోని బస్టాండ్ సమీపంలోని టీ స్టాల్ వద్ద కాసేపు ఆగిన ప్రభుత్వ విప్ శ్రీ వేముల వీరేశం అక్కడ ఉన్న స్థానికులతో ఆత్మీయంగా ముచ్చటించారు. వారి సమస్యలు, కష్టసుఖాలను అడిగి తెలుసుకుంటూ, ప్రజల అభిప్రాయాలను తెలుసుకున్నారు. ఎమ్మెల్యేను తమ మధ్య చూసిన స్థానికులు ఆనందం వ్యక్తం చేసి, పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లగా, వాటి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు..

# సర్పంచ్‌ను సన్మానించిన కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు





**రామన్నపేట (వార్తా వేదిక సూర్య) జులై 9 :** రామన్నపేట మండలం బాచుప్పల ప్రాథమిక పాఠశాలలో 3 ఉన్న అడ్మిషన్స్ 19 కు పెరగడం లో పాఠశాల ఉపాధ్యాయులకు సహకరించడమే కాకుండా ప్రైవేట్ పాఠశాలలో చదువుతున్న తన 2 వ తరగతి అమ్మాయి ని తమ ఊరి ప్రాథమిక పాఠశాలలో చేర్పించి మరియూ ఒక విద్యా వాలంటీర్ ను నియమించి ఆదర్శంగా నిలిచిన బాచుప్పల సర్పంచ్ బాచుప్పల మాధవీ భూపాల్ ను మునిపంపుల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు దొడ్డి స్వామి అభినందించి సన్మానించారు. గురువారం పాఠశాల తనిఖీ లో భాగంగా బాచుప్పల పాఠశాలను సందర్శించి ఉపాధ్యాయులను ప్రశంసించారు . ఇదే విధంగా ప్రతీ ఊరి ప్రజలు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాల లో చేర్పించి ప్రభుత్వ పాఠశాలల ను పరి రక్షించు కోవాలని కోరారు. అదే విధంగా ప్రతీ పాఠశాల లో కిచెన్ గార్డెన్ లను ఏర్పాటు చేయాలని , వాటర్ ట్యాంక్ లను శుభ్రంగా ఉంచుకోవాలని తరగతి గదులను పరిశుభ్రంగా ఉంచాలని, మధ్యాహ్న భోజనం మెనూ పాటించాలని సూచించారు. కుంకుడుపాముల, సూరారం, తుర్కపల్లి పాఠశాలలను కూడా సందర్శించి విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించి పలు సూచనలు చేశారు.

# జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ఆధ్వర్యంలో చట్టాలపై అవగాహన




**వలిగొండ: జులై 9 ( వార్తా వేదిక సూర్య ):** జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ అధ్యక్షుడు ఏ జయరాజు ఆదేశాల మేరకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి వీ మాధవి లత సూచనల మేరకు వలిగొండ మండలం టేకుల సోమారం, ఆరూరు గ్రామాల్లో గ్రామ పంచాయతీల దగ్గర న్యాయ విజ్ఞాన సదస్సును గురువారం నిర్వహించారు. ఈ అవగాహన సదస్సులో చీఫ్ డిప్యూటీ లీగల్ డిఫెన్స్ కౌన్సిల్ కట్ట భూపాల్ రెడ్డి, అసిస్టెంట్ లీగల్ డిఫెన్స్ కౌన్సిల్ నారగోని రాజశేఖర్ పాల్గొన్నారు. టేకులసోమారం గ్రామ పంచాయతీ దగ్గర నిర్వహించిన సదస్సులో గ్రామ సర్పంచ్ పనుమటి మమతారెడ్డి, అరూరు గ్రామంలో సర్పంచ్ సుక్క ముత్యాలు అధ్యక్షతన ప్రజలకు వివిధ చట్టాలపై అవగాహన కల్పించారు. వయోవృద్ధుల సంక్షేమ చట్టం, బాల్యవివాల నిర్మూలన చట్టం, మాదకద్రవ్యాలు నిరోధక చట్టం, జాతీయ న్యాయ న్యాయ సేవ అధికార సంస్థ ఆధ్వర్యంలో అందజేస్తున్న వివిధ న్యాయ సేవల పథకాల గురించి వివరించడం జరిగింది. నల్సా ఆధ్వర్యంలో అందజేస్తున్న ఉచిత న్యాయ సేవలు గురించి 15100 టోల్ ఫ్రీ నెంబర్ గురించి తెలియజేశారు. రాజ్యాంగం అందించిన ప్రాథమిక హక్కులతో పాటు ప్రాథమిక విధులు ఉంటాయని ప్రతి పౌరులు బాధ్యతగా తమ విధులను పాటించాలని సూచించారు. అవగాహన కరపత్రాలను ఆవిష్కరించి అందజేయడం జరిగింది. కార్యక్రమంలో పారా లీగల్ వాలంటీర్లు కురిమేటి యాదయ్య, కానుగంటి శ్రీశైలం ,ఆయా గ్రామపంచాయతీలో ఉప సర్పంచ్ లు, పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
శుక్రవారం
జులై 10, 2026
సంపుటి : 2, సంచిక : 51
Follow:




# రైతు సంక్షేమానికి కృషి

- ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు

తెలిపిన కాంగ్రెస్ నాయకులు



**అడ్డగూడూరు జులై 9(వార్త వేదిక సూర్య)** రైతు సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుందని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు లింగాల నర్సిరెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలో అధ్యక్షులు లింగాల నర్సిరెడ్డి ఆధ్వర్యంలో విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ... తుంగతుర్తి శాసనసభ్యులు సామేలు తెలంగాణ రాష్ట్ర షెడ్యూల్ కులాల సంక్షేమ కమిటీ సభ్యులుగా నియమితులైన సందర్భంగా కాంగ్రెస్ మండల పార్టీ తరుపున శుభాకాంక్షలు తెలిపారు. తుంగతుర్తి నియోజకవర్గంలో గతంలో ఎన్నడూ లేని విధంగా అభివృద్ధి కార్యక్రమాలు సంక్షేమ ఫలాలు ప్రతి పేదవాడికి చేరేలా ఎమ్మెల్యే కృషి చేస్తున్నారని అన్నారు. మానాయికుంట - చౌళ్ళరామారం వరకు డబల్ రోడ్డు, 200 కోట్ల రూపాయలతో నియోజకవర్గంలోని తిరుమల గిరి మండల పరిధిలోని తొండ గ్రామంలో ఇంటిగ్రేటెడ్ స్కూల్, రాష్ట్రవ్యాప్తంగా రైతులందరికీ ఏకకాలంలో రైతు భరోసా 9000 కోట్ల నిధులు విడుదల చేయడం పట్ల రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డికి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం కాంగ్రెస్ నాయకులు నూతనంగా ఎన్నికైన మండల పార్టీ అధ్యక్షులు లింగాల నర్సిరెడ్డిని శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డిసిసి ఉపాధ్యక్షులు జోజి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు పాశం సత్యనారాయణ, మార్కెట్ కమిటీ డైరెక్టర్ విద్యాసాగర్, పట్టణ అధ్యక్షులు సోమిరెడ్డి, బొమ్మగాని లక్ష్మయ్య, బాలెంల సురేష్, వేముల బిక్షం, ఉపసర్పంచ్ శీల లింగమల్లు, గురుమూర్తి, కడారి శ్రీనివాస్, రాజశేఖర్ రెడ్డి, కడారి నాగరాజు, బాలెంల నరేష్, మందుల వెంకటేష్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆదర్శ పాఠశాలకు అన్నం తినే స్థలం లేదు..

- ఎండి పాషా, సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు



**చౌటుప్పల్ జూలై 9 వార్తా వేదిక సూర్య :**చౌటుప్పల మున్సిపాలిటీలోని ఆదర్శ పాఠశాల, మోడల్ స్కూల్ ను సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఎం.డి పాషా, గోశిక కరుణాకర్ గురువారం సందర్శించి పాఠశాల పరిస్థితులను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఆదర్శ పాఠశాలలో మధ్యాహ్నం భోజనం వంటకానికి కావలసిన సరైన భవన సదుపాయం లేక, రేకుల షెడ్డులోనే మధ్యాహ్న భోజనాన్ని వండవలసిన దుస్థితి కలిగింది, దీనివలన వర్షాకాలంలో భోజనం, వంటకానికి, విద్యార్థులు కూర్చొని తినడానికి తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని వెంటనే ప్రభుత్వం స్పందించి ఆదర్శ పాఠశాలలో మధ్యాహ్నం భోజన వసతికి కావలసిన భవన సదుపాయాన్ని, విద్యార్థులు మధ్యాహ్న భోజనాన్ని కూర్చొని తినడానికి ఒక హాలును ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. విద్యార్థులు ఎండ కు, వర్షాలను లెక్కచేయకుండా ఇబ్బందికర పరిస్థితుల్లో భోజనం చేయాల్సి వస్తుందని పేర్కొన్నారు. విద్యార్థుల ఆరోగ్యం, పరిశుభ్రత అదృష్ట పాఠశాలలో అత్యవసరంగా డైనింగ్ హాల్ నిర్మించాలని ప్రభుత్వాన్ని కోరారు. విద్య హక్కుతో పాటు విద్యార్థులకు కనీస మౌలిక సదుపాయాలు కల్పించడం ప్రభుత్వం బాధ్యతని తెలిపారు. ఆదర్శ పాఠశాలలో నాణ్యమైన విద్యతో పాటు తగిన వసతులు కూడా ఉండేలా అధికారులు వెంటనే చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. మోడల్ స్కూల్ కు వచ్చేటటువంటి రోడ్డు గుంతల మయం అవ్వడం వల్ల విద్యార్థుల, తల్లిదండ్రులు, ప్రమాదాలకు గురవుతున్నారని కావున మోడల్ స్కూల్ వెళ్లే దారిని సిసి రోడ్డు వేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మున్సిపల్ కార్యదర్శి గోశిక కరుణాకర్, బండారు నరసింహ, దండా అరుణ్ కుమార్, ఆకుల ధర్మయ్య, తూర్పునూరి మల్లేశం, సప్పిడి శ్రీనివాస్ రెడ్డి, ఎం. డి. ఖయ్యూం, తూర్పునూరి వెంకటేష్, తూర్పునూరి సుమలత, గుణముని ఐలయ్య, పాల్గొనడం జరిగింది.

## వృత్తి విద్య పూర్తి చేసిన విద్యార్థులకు జాబ్ మేళా



**మోత్కూరు, జూలై 09 ( వార్త వేదిక సూర్య):** వృత్తి విద్య కోర్సులో ఇంటర్మీడియట్ పూర్తి చేసిన విద్యార్థులకు ఈనెల14న ఉమ్మడి నల్లగొండ జిల్లా కేంద్రంలోని కెపిఎం వృత్తివిద్యా జూనియర్ కళాశాలలో జాబ్ మేళా నిర్వహించడం జరుగుతుందని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఆర్ రవీందర్ అన్నారు. గురువారం ఈ మేరకు ఇందుకు సంబంధించిన జాబ్ మేళాకు ఫ్లెక్సీని ఆ కళాశాలలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ జాబ్ మేళాలో 2024 నుండి ఇంటర్ వృత్తి విద్య కోర్సులో ఉత్తీర్ణులైన వారు తమ తమ ఒరిజినల్ సర్టిఫికెట్లతో హాజరు కావాలన్నారు. 162కంపనీలు జాబ్ మేళాలో పాల్గొనే వారికి ఉద్యోగ శిక్షణతో పాటు ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నాయని , ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల లెక్చరర్లు పాల్గొన్నారు.

## చేనేత కార్మికులకు రుణాలను మాఫీ చేయాలి



**మోత్కూరు,జూలై 09 ( వార్త వేదిక సూర్య):** చేనేత సహకార సంఘాల క్యాష్ క్రెడిట్ రుణాల మాఫీ చేయాలని చేనేత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు వనం శాంతి కుమార్ ప్రభుత్వాన్ని కోరారు. గురువారం ఈ మేరకు మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి సీతారాములు , చేనేత రాష్ట్ర నాయకులతో కలిసి హైదరాబాద్ లోని చేనేత హ్యాండ్లూమ్ కమిషనర్ సభ్య సాచి ఘోష్, ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందించారు. ఈ సందర్భంగా శాంతి కుమార్ మాట్లాడుతూ చేనేత కార్మికులకు నిరంతరం ఉపాధి కల్పించాలని, జీవో నెంబర్ 1 ద్వారా సహకార సంఘంలో ఉత్పత్తి చేసిన వస్త్రాలను టెస్కో కొనుగోలు చేసి, వాటిని గురుకుల విద్యార్థులకు షర్టింగ్ , షూటింగ్ దుప్పట్లు సప్లై చేయాలని కోరారు. టెండర్లను లేకుండా నేరుగా టెస్కో వస్త్రాలను కొనుగోలు చేయాలని, త్రిఫ్ట్ పథకంలో చేనేత భరోసా పథకంలో కార్మికులకు ▯4,500 మూడు నెలలుగా జమ చేసిందని మిగతా బకాయిలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట రాష్ట్ర కార్యదర్శి ముషం నరహరి ఉన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని 30 పడకల ఆసుపత్రిగా మార్చాలి

- సిపిఎం డిమాండ్

**మోత్కూరు, జూలై 09 (వార్త వేదిక సూర్య):** అసంపూర్తిగా ఉన్న మోత్కూరు పిహెచ్ సి ని నూతన భవనాన్ని నిర్మిం నిర్మించడంతోపాటు 30 పడకల ఆసుపత్రిగా మార్చాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడు బొల్లు యాదగిరి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో స్థానిక ప్రాథమిక ఆరోగ్యకేంద్రాన్ని పరిశీలించి, ప్రజలను పలు సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోత్కూరు పిహెచ్ సికి ప్రతి నిత్యం 100 నుంచి 120 మంది పేషెంట్లు వస్తున్నారని, ప్రజలకు కనీస వసతులైన నీరు, మరగుదొడ్లు వినియోగంలో లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఆసుపత్రిలో ముగ్గురు డాక్టర్లు ఉండవల్సి ఉండగా కేవలం ఒక్క డాక్టర్ మాత్రమే అందుబాటులో ఉన్నారని, పిహెచ్ఓ పోస్ట్ కూడా ఖాళీగా ఉందన్నారు. దాదాపు 60





సంవత్సరాల క్రితం నిర్మించిన భవనం శిదీలావస్థకు చేరిందని, ప్రజల తాగునీటీ కోసం ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్ వెంటనే ప్రారంబించాలని కోరారు.

గత 2023 అసెంబ్లీ ఎన్నికల ముందు స్థానిక ఎమ్మెల్యే మందుల సామేల్ మోత్కూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని 30 పడకల ఆసుపత్రిగా మార్చుతానని హామీ ఇచ్చారని, నేటికి 29 నెలలు కావోస్తున్న ఆయన మాటలు నీటి మూటలే అయ్యాయని విమర్శించారు ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే చొరవ చూపి, శిదిలావస్థలో ఉన్న పి. హెచ్.సి.కి నూతన భవనాన్ని నిర్మించి, 30 పడకల ఆసుపత్రిగా మార్చడంతోపాటు పోస్టుమార్టం సౌకర్యం కల్పించాలన్నారు..

ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు, పట్టణ కార్యదర్శి రాచకొండ రాములమ్మ,,మండల కమిటీ సభ్యులు దడిపల్లి ప్రభాకర్, పానుగుల రమేష్, గుండు లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## ఆరాధ్య ఫౌండేషన్ చైర్మెన్ వాణి జన్మదిన వేడుకలు



**మోత్కూరు, జూలై 09 ( వార్త వేదిక సూర్య):** ఆరాధ్య ఫౌండేషన్ చైర్మెన్ తాడోజు వాణి జన్మదిన వేడుకలను గురువారం మున్సిపల్ కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో ఫౌండేషన్ మండల కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బర్త్ డే కేక్ ను కట్ చేసి ప్రజలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ జిల్లా అధ్యక్షుడు గనగాని నర్సింహ్మ మాట్లాడుతూ ఆరాధ్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాలతో పాటు వందలాది కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించిన వాణి ఇలాంటి పుట్టినరోజు మరెన్నో వేడుకలు జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆ ఫౌండేషన్ రాష్ట్ర కమిటీ సభ్యులు వెలిమినెటి జాహంగీర్, కల్వల నరేశ్, జిల్లా గౌరవ అధ్యక్షుడు ధబ్బేటి సోంబాబు, గిరగాని వీరేందర్,సూర్యాపేట జిల్లా నాయకులు గుగులోతు జైపాల్ నాయక్,యూత్ అధ్యక్షుడు పోచం ఉపేందర్, సీనియర్ నాయకులు పురుగుల యాదగిరి, శ్రీను,మొరిగాల మల్లేష్ తదితరులు పాల్గొన్నారు..

## బీసీ బాలిక హాస్టల్ ఆకస్మిక తనిఖీ



**మోత్కూరు, జూలై 09 (వార్త వేదిక సూర్య ):** మోత్కూరు మున్సిపల్ కేంద్రంలోని సంక్షేమ వసతి గృహాన్ని జిల్లా ఉపాధి కల్పన అధికారి, హాస్టల్ ప్రత్యేక అధికారి ఎన్ పద్మ గురువారం రాత్రి ఆకస్మికంగా తనిఖీ చేశారు హాస్టల్ లో లైటింగ్ సరిగా లేకపోవడం, శానిటేషన్ అధ్వానంగా ఉండటం, పలు ఫ్యాన్లు పనిచేయకపోవడం, స్టోర్ రూమ్ కు తాళం వేసి ఉండటం అవసరమైన రిజిస్టర్లు అందుబాటు లేకపోవడంపై పద్మ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. గత నెల 30న నిర్వహించిన తనిఖీ,నేటి తనిఖీల్లోను వార్డెన్ గౌర్వాజరైనట్లు తెలిపారు. విద్యార్థులకు కనీస బస్సులు కల్పించడం నిర్లక్ష్యం వహించిన బాధ్యులపై చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కు నివేదిక సమర్పిస్తామని తెలిపారు.హాస్టల్ లో ఉన్న లోపాలను వెంటనే సరిదిద్దాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. హాస్టల్ నిర్వహణలో నిర్లక్ష్యాన్ని ఎట్టి పరిస్థితిలో సహించబోమని హెచ్చరించారు.







Printed, Published and Owned by **POLOJU SRINIVASA CHARY**, and **Printed at SURYA DIGITAL PRINTERS**, H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252., and Published at H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252. **Editor: POLOJU SRINIVASA CHARY. PRGI.NO:- TGTEL/25/A0305,** Cell:9985389183. **EmailId:vaarthavedhikasurya2025@gmail.com**